

## యాదాద్రి నరసింహుడి తెప్పోత్సవం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానంలో గురువారం చైత్ర పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 6:30 నుండి 7:30 వరకు శ్రీ స్వామి వారిని కొండపైన గల విష్ణు పుష్కరిణి నందు తెప్పపై తెప్పోత్సవము ఆలయ పురోహితులచే అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 32
సహార్
ఉ॥ 04 : 40




నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 07, ఏప్రిల్ 2023 16 పేజీలు






# కొనసాగుతున్న పది పరీక్షలు

### ఇంగ్లీష్ పరీక్షకు 62 మంది గైర్హాజరు

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**
పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 107 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పటిష్ట బందోబస్తు మధ్య నిర్వహించారు. దీంతో ఉదయం 8 గంటల నుండే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఐదు నిమిషాల నిబంధన అమలులో ఉండడంతో విద్యార్థులు ఉరుకుల పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఇంగ్లీష్ పరీక్షకు 19238 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19180 మంది విద్యార్థులు హాజరయ్యారు. సప్లిమెంటరీకి 17 మంది

2లో...



# సౌకర్యాలు లేమితో.. సతమతం

ఉపాధి హామీ పనుల వద్ద మౌలిక వసతులు లేకపోవడంతో కూలీలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. పనులు జరిగే వద్ద టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో చెట్ల కింద కూలీలు కొంత సేపు తలదాచుకుని సేద తీర్చుకుంటున్నారు. ఇళ్లల్లో పనులు పూర్తి చేసుకుని ఉదయం 8 గంటలకే ఉపాధి పనులకు వెళ్తున్నారు. టెంట్లు లేకపోవడం, మెడికల్ కిట్‌లు ఇవ్వకపోవడం, మంచి నీటి సౌకర్యం కల్పించకపోవడంతో కూలీలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఎండ వేడిమిని తట్టుకోలేక సమీపంలోని చెట్లను ఆశ్రయిస్తున్నారు.

నడిగూడెం, ప్రభాతవార్త

**ఎండ వేడిమికి ఇబ్బందులు పడుతున్న కూలీలు**

**గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతున్న పనులు**

2 లో..



# పకడ్బందీగా పది పరీక్షల నిర్వహణ

### -కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**నల్లగొండ , ఏప్రిల్ 6 ప్రభాతవార్త**
పదవతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టామని, పరీక్షా కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వ సూచనల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెకటర్ టి.వియన్ కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన నార్కట్‌పల్లి , నల్లగొండ మండలాల్లో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను, అదేవిధంగా నర్సరీలను ఆయన ఆకస్మికంగ ఆతనిఖీ చేసి తగు సూచనలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్ కాపీయింగ్ జరగకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి చుట్టుప్రక్కల ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయడం జరిగిందని, పోలీస్ సిబ్బందితో నిరంతరం భద్రత కల్పిస్తున్నామని, విధులు నిర్వహించే సిబ్బందిని సైతం అప్రమత్తం

2లో...

## తాటిపాముల బిక్కేరు వాగు నుండి అక్రమంగా

# ఇసుక రవాణా

**అక్రమ ఇసుక రవాణాతో ట్రాక్టర్ యజమానుల సంపాదన**

**డబ్బులిస్తే పోలీసు వారు వదిలేసుడు!**

తిరుమలగిరి, ప్రభాతవార్త
తిరుమలగిరి మండలంలోని తాటిపాముల బిక్కేరు వాగు నుండి ఇసుక అక్రమ రవాణా రాత్రి సమయాలలో జోరుగా సాగుతుందని ఎవరికి చెప్పిన పట్టించుకోవడం లేదని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్ యజమానులను డబ్బులిస్తే వదులుడు లేదంటే బెదిరింపులతో తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ హోంగార్డు, కానిస్టేబుళ్ల ఫోన్ పే,

2 లో..



2లో...



## 100 కేజీల గంజాయి పట్టివేత

**పోలీసులను పరుగులు పెట్టించిన నిందితులు**

మునగాల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త
సుమారు 100 కెజిల గంజాయి పట్టుబడిన సంఘటన గురువారం మండల పరిధిలోని మాధవరం

2లో...



## కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్ధశ

**అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**

**అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచి**

**ఎమ్మెల్యే సైదిరెడ్డి**

**రూ.60లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభం**

**రూ.8 లక్షలతో నిర్మించిన యాదవ కమ్యూనిటీ హాల్**

**రూ.20లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం**

## సౌకర్యాలు లేమితో.. సతమతం

నడిగూడెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఎండ తీవ్రత పెరుగుతుంది. మంచి నీళ్ల తాగి బాటిల్ అక్కడ పెట్టేలోపే గొంతు ఆరి తిరిగి దాహం వేస్తుంది. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పైపైకి పోతున్నాయి. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులు చేయాలంటే కూలీలు నానా అవస్థలు పడుతున్నారు. పనులు చేసే చోట సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శిస్తున్నారు. గ్రామాల్లో కూలీల వలసల నివారణకు గాను 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూలీలకు ఉపాధి కల్పించేందుకు సంవత్సరంలో 100 రోజులు పనులు కల్పిస్తున్నారు. ఏప్రిల్ నెల నుండి కూలీల వేతనాలు కూడా పెంచారు. కానీ పనుల వద్ద మాత్రం సౌకర్యాలు కల్పించకపోవడంతో ఉపాధి కూలీలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. పనులకు ఉపయోగించే పారలు, గడ్డపారలు తదితర వస్తువులను పనులకు వెళ్లే కూలీలే తీసుకెళ్లి పనులు అవగానే తిరిగి ఇళ్లకు తెచ్చుకుంటున్నారు. అంతే కాకుండా పనుల వద్ద తగిన సౌకర్యాలు కల్పించకపోవడంతో అధికారులు విమర్శలపాలవుతున్నారు. మౌళిక వసతులు లేక ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. పనులు జరిగే వద్ద టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో చెట్ల కింద కూలీలు కొంత సేపు తలదాచుకుని సేద తీర్చుకుంటున్నారు. ఇళ్లల్లో పనులు పూర్తి చేసుకుని ఉదయం 8 గంటలకే ఉపాధి పనులకు వెళ్తున్నారు. టెంట్లు లేకపోవడం, మెడికల్ కిట్లు ఇవ్వకపోవడం, మంచి నీటి సౌకర్యం కల్పించకపోవడంతో కూలీలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఎండ వేడిమిని తట్టుకోలేక సమీపంలోని చెట్లను ఆశ్రయిస్తున్నారు. మంచి నీళ్ల కూడా కూలీలు ఇంటి వద్ద నుండి బాటిల్స్ లో తెచ్చుకుని తాగుతున్నారు. టెంట్లు, మంచి నీళ్ల ఏర్పాటుకు నిధుల కొరతే కారణమని అధికారులు అంటున్నారు. కానీ కూలీలు పడుతున్న ఇబ్బందులు మాత్రం గుర్తించడం లేదు. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో 475 గ్రామాల్లో రెండు మాసాలుగా ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఏప్రిల్, మే మాసాల్లో పనులు మరింత వేగవంతం కానున్నాయి. ఈ నేపథ్యంలో పనుల వద్ద సౌకర్యాలు కల్పించకపోవడం సరైంది కాదని కూలీలు అంటున్నారు. ఇదిలా ఉండగా పనులకు వచ్చే కూలీల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు గాను నూతన సాంకేతిక పద్ధతిని అవలంభిస్తున్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా పనులకు హాజరైన వారి వివరాలు పోర్టల్‌లో నమోదు చేస్తారు. జిల్లాలో 2,61,106 మంది కూలీలకు జాబ్‌కార్డులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. వేతనాలు కూడా రూ. 257 నుండి రూ. 272లకు పెంచారు. పెంచిన రూ. 15 ఈ ఏప్రిల్ మాసం నుండి అమలు చేస్తున్నారు. పనుల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు మాత్రం అందుబాటులో ఉంచుతున్నారు. మెడికల్ కిట్లు మాత్రం అందజేయడం లేదని కూలీలు అంటున్నారు. ఎండలకు పని చేస్తున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను మాత్రం అధికారులు అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం గ్రామాల్లో కుంటలు, చెరువుల్లో పూడికతీత పనులు, హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీల నిర్వహణ, ఫీడర్ ఛానెల్ పనులు, రహదారులకు ఇరువైపులా కంపచెట్ల తొలగింపు, కందకాలు తవ్వడం తదితర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. జాబ్‌కార్డు తీసుకున్న కూలీలంతా పనులకు వెళ్తూ ఎంత పని చేశారో ఎప్పటికప్పుడు మస్టర్లలో నమోదు చేయించుకుంటున్నారు. ఎండలు తీవ్రమవడంతో కూలీలు వ్యవసాయ పనులకు వెళ్లడం లేదు. ఉదయం వేళల్లోనే ఉపాధి పనులు పూర్తి చేసుకుని ఇంటి ముఖం పడుతున్నారు. ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి నియమించడంతో గ్రామాల్లో ఉపాధి పనులను మరింత వేగవంతం చేశారు. సౌకర్యాలను మాత్రం కల్పించకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించి టెంట్లు, మంచి నీరు, మెడికల్ కిట్ల తదితర మౌళిక సౌకర్యాలు కల్పించాలని పలువురు కూలీలు కోరుతున్నారు.

## పకడ్బందీగా పది పరీక్షల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి..)

చేశామని, ఇతరులు ఎవరూ పరీక్షా కేంద్రాలకు అనుమతించబోమని అన్నారు.నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్‌పిఆర్ హైస్కూల్‌లో తనిఖీ చేసి తగు సూచనలు అందజేశారు.నార్కట్‌పల్లి మండలం చైడంపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.శిబిరాలకు వచ్చే ప్రజలకు అన్ని వసతులు కల్పించాలని అన్నారు.జూన్ 15 వరకు కొనసాగే ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.ప్రతి రోజు గ్రామాలలో దాదాపు 150 మందికి పైగా కంటి పరీక్షలకు వచ్చేలా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు.అనంతరం చైడంపల్లి గ్రామంలో, నల్లగొండ మండలం అన్నెపర్తి గ్రామాలలో నర్సరీలను,వైకుంఠధామాలను సందర్శించి ఆర్చీల ఏర్పాటు, అవసరమై మొక్కలను సిద్ధం చేయడం వంటి అంశాలపై సూచనలను అందజేశారు.ఆయన వెంట ఎంపిడిఓలు యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాముల బిక్కేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణా

(మొదటి పేజీ తరువాయి..)

విడిగా రోజుకు వంద ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారని తిరుమలగిరి మండలం తాటిపాముల బిక్కేరు వాగు నుండి రాత్రి పగలు అనే తేడా లేకుండా విచ్చల విడిగా ఏలాంటి అనుమతులు లేకున్నా ఇసుక తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పక్కా మండలాలైన కొడకండ్ల, దేవరుప్పులకు తరలిస్తూ మొండ్రాయి గ్రామ శివారులో ఇసుకను దంపలుగా పోసి లారీల ద్వారా హైద్రాబాద్‌కు తరలిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తే నానా బూతులు తిడుతూ ట్రాక్టర్ల యజమానులు దౌర్జన్యంగా తీసుకెళ్తున్నారని ఆ గ్రామ సర్పంచ్ భర్త శ్రీనివాస్ ఇసుక తరలించవద్దని పేరుకే మండల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చేసి వాగులోకి ఇసుక ట్రాక్టర్లు వెళ్లకుండా జెసిబితో గోతి తీసి తిరిగి శుక్రవారం నాడు ఎవరికి ఇబ్బంది కలగకుండా ఇసుక ట్రాక్టర్లు అక్రమంగా తరలించవద్దని ఆదేశాలు ఇచ్చారు. సర్పంచ్ భర్త ఎర్ర శ్రీనివాస్ ఆదేశించారని అదే అదునుగా ట్రాక్టర్ యజమానులు శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి శనివారం ఉదయం 11 గంటల వరకు విచ్చల విడిగా విరామం లేకుండా ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తూనే ఉన్నారు. శనివారం రాత్రి కూడా ఎడతెరిపి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఇదే క్రమంలో లైసెన్స్ లేని వయసు లేని అబ్బాయిలు ట్రాక్టర్ తోలుతూ వాగు దగ్గరలోనే రైతు పొలంలో ట్రాక్టర్‌ను దింపి చేతికి వచ్చిన వరి పంట పొలాన్ని నాశనం చేశాడు. ఆ రైతు 100కు కాల్ చేస్తే వస్తున్నామని పోలీసులు రాక పోగా ఇసుక ట్రాక్టర్ యజమానులకు సమాచారం ఇచ్చి వారి దగ్గర నుండి మామూళ్లు తీసుకుంటూ ఎవరు ఫోన్ చేసి చెప్పిన వెంటనే అతని ఫోన్ నెంబరును పోలీస్ వారు ట్రాక్టర్ యజమానులకు ఇస్తూ మేము వస్తున్నామని మీరు వెళ్లిపోవాలని ముందస్తుగా సమాచారం ఇస్తున్నారు. పోలీసులు అక్కడికి వచ్చే సరికి ఎక్కడి దొంగలు అక్కడే గప్‌చుప్ అనే విధంగా ఉంటుందన్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు పోలీసు వారికి 1000 నుండి 500 వరకు ట్రాక్టర్ యజమానులు ఇస్తూ ఫోన్ పే, గూగుల్ పే ద్వారా కూడా చెల్లింపులు జరుగుతున్నాయి. గ్రామం మధ్యలో నుండి ట్రాక్టర్ల స్టాండ్‌కు ఎండకాలం రావడంతో ఇంటి ముందు నిద్రిస్తున్న వారికి ఆ సౌండ్‌తో నిద్ర లేని ఇబ్బందులకు గురవుతున్నారు. లైసెన్స్‌లు లేని చిన్న పిల్లలు ట్రాక్టర్లు తోలడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ట్రాన్స్‌పోర్టు అధికారులు దాడులు నిర్వహించి లైసెన్స్ లేకుండా ట్రాక్టర్లు తోలుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇసుక తీసే ప్రాంతంలో గ్రామపంచాయతీ మంచినీళ్ల బోరు రైతు పొలాలకు పారు బోర్లు ఉన్నాయని ఇసు తీయడం వల్ల ఆ బోర్లు వట్టిపోయే ప్రమాదం ఉంది. గతంలో ఇసుక ట్రాక్టర్లతో లారీలతో ఇసుకను అక్రమంగా తరలిస్తుంటే కొంత మంది రైతులు హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. స్టే ఉన్నప్పటికి విచ్చల విడిగా ఇసుక నడుస్తూనే ఉందని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ కార్యదర్శి సర్పంచ్‌లకు ఏలాంటి పట్టింపు లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గంటల వ్యవధిలోనే భార్యభర్తల ఆత్మహత్య

### భార్య మృతితో మనోవేదనకు గురైన ఎస్ఐ

### సర్వీస్‌రివాల్వర్‌తో కాల్చుకుని ఎస్ఐ కాసర్ల శ్రీనివాస్ మృతి

### జనగామ జిల్లాకేంద్రంలో నెలకొన్న విషాదం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాకేంద్రంలో గంటల వ్యవధిలోనే భార్యభర్తలు ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడడంతో పట్టణంలో విషాదం నెలకొంది. సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. జనగామ పట్టణంలో గత కొన్నేళ్లుగా ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కాసర్ల శ్రీనివాస్(52) అతని భార్యస్వరూపతో కలిసి జనగామ పట్టణంలోని వెంకన్నకుంటలో నివాసం ఉంటున్నారు. కాగా, బుధవారం రాత్రి భార్యభర్తల మధ్య గొడవపడినట్లు స్థానికులు తెలిపారన్నారు. దీంతో గురువారం ఉదయం ఎస్ఐ శ్రీనివాస్ భార్య స్వరూప (45) బాత్‌రూమ్‌లోని కిటికికి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా, ఈసంఘటనను నిద్రనుంచి లేచి బాత్‌రూమ్‌కు వెళ్లిన శ్రీనివాస్‌కు భార్య ఆత్మహత్యకు పాల్పడి ఉండడం చూసి రోదిస్తుండడంతో విషయం తెలుసుకున్న స్నేహితులు, బంధువులు ఇంటికి వచ్చి శ్రీనివాస్‌ను పరామర్శించారు. అనంతరం ఎస్ఐ నివాసానికి ఏసీపీ దేవేందర్‌రెడ్డి, పట్టణ ఇన్‌చార్జి సీఐ నాగబాబు చేరుకుని పరిశీలించారు. భార్య మృతికి గల కారణాలను ఎస్ఐ శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు అడిగి తెలుసుకున్నారు. అప్పటివరకు బెడ్‌రూమ్‌లో ఉన్న ఎస్ఐ శ్రీనివాస్ బాత్‌రూంకి అని చెప్పి లోపలికి వెళ్లి ఒక్కసారిగా తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కాల్పుల శబ్దం విని అప్పటికే ఇంట్లో ఉన్న ఏసీపీ, సీఐ బాత్‌రూమ్‌కి వెళ్లిచూడగా ఎస్ఐ శ్రీనివాస్ కుప్పకూలి ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసిం హస్వామి నిత్యకళ్యాణం నుఅర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురు వారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భ ంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించు కొని తరించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మ కర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధి కారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి,ఆంజనేయాచార్యులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 13 మంది హాజరయ్యారు. మొత్తం 62 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. రెగ్యులర్‌లో 58 మంది విద్యార్థులు సప్లిమెంటరీలో నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. సిట్టింగ్ సా ్వడ్, ఫ్లయింగ్ సా ్వడ్ బృందాలతో పాటు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారులు పరీక్షను పర్యవేక్షించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు ఖుష్బూగుప్తా, భాస్కర్‌రావులు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో ఎక్కడా ఎటువంటి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఈవో తెలిపారు.

## 100 కేజీల గంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి..)

శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మునగాల మండల కేంద్రంలో వాహనాల తనిఖీలో భాగంగా నిమగ్నమైన పోలీసులకు కారులో గంజాయితో పారిపోతున్న నిందితులు ఒక్కసారిగా డివైడర్ వద్ద గల స్టాపర్ బోర్డులను ఢీకొట్టి వెళ్తుండగా సదరు వాహనాన్ని పట్టుకునేందుకు సీఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో వెళ్లిన పోలీస్ సిబ్బందిని నిందితులు అరగంటపాటు పరుగులు పెట్టించారు. హైవే పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం అందించి 100 కెజిల గంజాయితో పాటు ముగ్గురు నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ లోకేష్, సిబ ్బంది సుదర్శన్, డ్రైవర్ ఈశ్వర్‌లు నిందితులను పట్టుకున్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ

హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త

అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వ అధిక ప్రాధాన్యత ఇస్తుందని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో రూ.20లక్షలతో నూతన గ్రామపంచాయితీ భవనానికి శంకుస్థాపన చేశారు. రూ.60లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును, రూ.8లక్షల వ్యయంతో యాదవ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతే రోడ్లకు మహర్దశ వచ్చిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లె పల్లెకు రోడ్డు రావడమే కాకుండా ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లు కూడా వచ్చాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ తెచ్చిన సిఎం కెసిఆర్‌రావు తీసుకొని చేస్తున్న అభివృద్ధిగా ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపథంలోముందుకు తీసుకు వెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతులలో నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు బిఆర్ఎస్ పాలనలో క్రమ క్రమంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. రైతాంగం కోసం సిఎం కెసిఆర్ ప్రాజెక్టులు కట్టి సాగు, మంచినీరు, 24 గంటల కరెంట్, పంటలకు పెట్టుబడులు, రైతులకు బీమాచేసి, రుణమాఫీ చేసిందని ఆయన గుర్తు చేశారు. గ్రామంలోని అర్హులకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. గ్రామంలో ఎస్సీ కమ్యూనిటి హాల్‌కు రూ.5లక్షలు సాంక్షన్ చేశామన్నారు. త్వరలో లింగగిరి నుండి కొత్తతండా వరకు డబల్‌రోడ్డు వేయిస్తానన్నారు. ఎన్నో రకాల పెన్షన్స్, కెసిఆర్ కిట్, రైతు బంధు, రైతుబీమా మరెన్నో పథకాలు నడుసు ్తన్నాయన్నారు. త్వరలో గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3 లక్షలు ఇల్లు కట్టుకునేందుకు అర్హులకు మంజూరు చేస్తామన్నారు. దళితులకు దళితబంధు ద్వారా రూ.10లక్షలు,యాదవు లకు గొర్రెల పంపిణీ నెల రోజుల్లో జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో మూడు సంవత్సరాల కాలంలో రూ.35వేల కోట్ల అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి కమిటి మెంబర్ చావా వీరభద్రం, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు ముడెం గోపిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, గ్రామసర్పంచ్ పత్తిపాటి రమ్యానాగరాజు, వైస్ సర్పంచ్ గురవయ్య, పిఎసిఎస్ చైర్మన్ గోపాల్‌రావు, మాజీ సర్పంచ్ గోపరాజు, గోపి, పాపారావు పాల్గొన్నారు.

# స్వర్ణభారతి ట్రస్టు సేవలు అభినందనీయం

*కోదాడ రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం పుణ్య కార్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని రంగా థియేటర్ ముందు స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైటెక్ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోదాడ పట్టణానికి చుట్టుపక్కల గ్రామాల నుండి నిత్యం వేలాది మంది ప్రజలు వస్తుంటారని, మండు వేసవిలో వారి దప్పిక తీర్చడానికి చల్లటి మంచి నీరు ఏర్పాటు చేయాలనే ఆలోచన ట్రస్టు సభ్యులకు రావడం అభినందనీయమన్నారు. స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. స్వర్ణ భారతి ట్రస్టు బంగారు తెలంగాణలో భాగ స్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ట్రస్టు ఆధ్వర్యంలో చేసేటటువంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్ని వేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు గౌరవ అధ్యక్షులు నాగుబండి రంగా, అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి నీలా సత్యనారాయణ, చారుగండ్ల రాజశేఖర్, కోశాధికారి ఇరుకుళ్ల చెన్నకేశవరావు, ఉపాధ్యక్షులు ఒరుగంటి కిట్టు, జాయింట్ సెక్రటరీ యాదా సుధాకర్, రంగా ముక్తేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, పయిడిమర్రి సత్యబాబు, గుండెల సూర్యనారాయణ, వెంపటి మధుసూదన్, ఒరుగంటి ప్రభాకర్, రాయపూడి వెంకటనారాయణ, వంగవీటి రామారావు, పందిరి సత్యనారాయణ, పైడిమర్రి వెంకటనారాయణ, మినరల్ వాటర్ దాత శివకోటి జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా మహాసభల విజయవంతానికై ప్రచారం

*నడిగూడెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యుల 11వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రమైన నడిగూడెంలో ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రచారం చేపట్టారు. ఈ నెల 9న సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాసభలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొ న్నారు. రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డితో పాటు ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ ఈ సభలకు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆర్ఎంపి సంఘం గౌరవ అధ్యక్షుడు వీరబాబు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ం గ్రామీణ వైద్యులను గుర్తించి 428 జీవోను విడుదల చేయడంతో హర్షం ప్రకటించారు. మహాసభకు గ్రామీణ వైద్యులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ప్రభాకర్, సత్యనారాయణ, శ్రీరాములు, సైదులు, వెంకట్, నాగభూషణం, సందీప్, నాగేశ్వరరావు, నరేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల తనిఖీ

*నడిగూడెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను గురువారం అధికారులు తనిఖీ చేశారు. బాలుర ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. మండల ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, మునగాల సీఐ ఆంజనేయులు, ఎస్ఐ ఎం. ఏడుకొండలు తనిఖీలు చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి వాహనాలను, సెల్‌ఫోన్లను అనుమతించలేదు. ఇన్విజిలేటర్లు, పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సెల్‌ఫోన్లు, వాహనాలను బయటపెట్టి వెళ్లారు. ఇంగ్లీష్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించారు. ఎలాంటి అవకతవకలు, అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్ష జరిగింది. కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. పోలీస్ బందోబస్తు పెంచారు. విఆర్ఎలు, సిట్టింగ్ స్క్వాడ్‌లు ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆంగ్ల పరీక్షకు గురుకుల పాఠశాల కేంద్రంలో 180 మంది విద్యార్థులకు గాను 179 మంది విద్యార్థులు హాజరు కాగా ఒకరు గైర్హాజరైనట్లు ఎంఈవో సలీం షరీఫ్ తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాలలో 135 మంది విద్యార్థులకు గాను 134 మంది విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

*మునగాల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్న మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ తెలిపారు. మండల కేం ద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 129 మంది విద్యార్థులకు గాను గురువారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు 129 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదే విధంగా సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 170 మంది విద్యార్థులకు గాను 170 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నడిగూడెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్స వ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండల పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ లతీఫ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా బిజెపి అధికార పక్షంగా, ప్రతిపక్షంగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారినికి కృషి చేసిందన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి ఎందరో నేతలు నిస్వార్థంగా పనిచేసి పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. సిద్ధాంతం, ప్రజల కోసం పోరాడారన్నారు. దేశంలో రోజు రోజుకు బిజెపి అన్ని రాష్ట్రాల్లో విస్తరిస్తుందని ప్రజలు బిజెపి వెంట ఉన్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, రాముడు, వెంకన్న, బాలకృష్ణ, ఉపేందర్, గోపి, శ్రీను, సైదులు, వెంకయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు - మన బడి పనుల పరిశీలన

*నడిగూడెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



మండలంలోని బృందావనపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు - మన బడి పనులను జిల్లా ఫారెస్ట్ అధికారి, మండల ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్ గురువారం పరిశీలించారు. పనుల నాణ్యతను తనిఖీ చేశారు. అదే విధంగా నర్సరీలో మొక్కల పెంపకాన్ని, సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల హాజరు శాతం, పౌష్టికాహారాన్ని సక్రమంగా అందిస్తున్నారా లేదా తదితర అంశాలను టీచర్లను అడిగి తెలుసుకున్నారు. వేణుగోపాలపురం గ్రామంలో నర్సరీని పరిశీలించి మొక్కలు దెబ్బతినకుండా పెంచాలన్నారు. రెండవ విడత గొర్రెల యూనిట్‌ల పంపిణీకి సంబంధించి పశు వైద్యాధికారులు రవికుమార్, అఖిలతో స్పెషల్ ఆఫీసర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యర్రయ్య, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీవో లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

*పాలకవీడు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

కుటుంబ కలహాలతో కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన షేక్ లతీఫ్(40)కు ఒక కుమారుడు నాగుల్‌మీరా, కూతురు హసీనాలు ఉన్నారు. ఈ ఏడాది జనవరి 3న నాగుల్‌మీరా ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందడంతో నాటి నుండి లతీఫ్ మద్యానికి బానిసై భార్య లతీఫ్‌బీతో తరుచుగా గొడవ పడుతుండేవాడు. జీవనోపాధి కోసం గత కొద్ది రోజుల క్రితం వారు మిర్యాలగూడకు వెళ్లి ఉంటున్నారు. గత వారం రోజుల క్రితం లతీఫ్ భార్యతో గొడవపడి స్వగ్రామానికి వచ్చాడు. తిరిగి ఈ నెల 5వ తేదీన తన కూతురు హసీనాతో కలిసి మిర్యాలగూడ భార్య వద్దకు వచ్చి గొడవపడ్డారు. ఇట్టి గొడవను మనస్సులో పెట్టుకుని గుడుగుంట్లపాలెం గ్రామానికి కూతురుతో కలిసి వచ్చి కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. వీరిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో లతీఫ్ మృతి చెందాడు. హసీనా బాలాజి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. మృతుడి చిన్నమ్మ షేక్ లాల్‌భీ ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

*మునగాల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ప్రశ్నాపత్రం లీకేజి విషయంలో ప్రధాన నిందితుడిగా వ్యవహరించిన బండి సంజయ్ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు చేయాలని, బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి వెంటనే తొలగించాలని ఎఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్. సీతారాం అన్నారు. గురువారం మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులతో కలిసి బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రాష్ట్రంలో మతకల్లోలాలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పైశాచిక ఆనందం పొందడమే బిజెపి లక్ష్యమన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం హేయమైన చర్య అన్నారు. పేపర్ లీకేజికి పాల్పడిన బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు శివ, కాసర్ల రాజేష్, ముస్తఫా, తాళ్లూరి త్రినాధ్, ముత్యాల యశ్వంత్, జగదీష్, అమరోజు శివ, మాలోతు గురుత్వాన్, వెంకటేష్, వాసు, ప్రవీణ్, చందు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

*అనంతగిరి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్స వ వేడుకలు గురువారం మండల పార్టీ అధ్యక్షుడు యేలేటి వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావంలో వాజ్‌పేయి, ఎల్‌కె అద్వానీ అందించిన సేవలను గుర్తు చేస్తూ రెండు సీట్లతో ప్రారంభమైన బిజెపి ప్రస్తుతం 330 పార్లమెంట్ సీట్లతో ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిందన్నారు. అదే విధంగా పార్టీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలంగాణలో ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, వాణిజ్య సెల్ కనీ ్వనర్ వంగవీటి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల సతీష్, మునగాల శ్రీనివాస్, దేవరశెట్టి సత్యనారాయణ, ఎడ్లపల్లి వెంకటనర్స య్య, మొక్క రమేష్, సాయికృష్ణ, రంగాచారి, ప్రకాష్‌కుమార్, ఉదయ్, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె పల్లెకు ఓబిసి ఇంటింటికి బిజెపి కరపత్రాలను ఆవిష్కరించారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవంపై అవగాహన సదస్సు

**సూర్యాపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** స్థానిక సూర్యాపేట కేంద్రం పరిధిలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో వీవై సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర కళాశాల సూర్యాపేట వారి సౌజన్యంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవంపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. సంస్థ ప్రతినిధి వంగాల రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు స్తానిక కళాశాల ప్రిన్సిపల్ శ్రీ డాక్టర్ వి. వెంకటేశులు సభ అధ్యక్షత వహించగా, జిల్లా వైద్య మీడియా అధికారి డాక్టర్ అంజయ్యగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. మొదటగా సభ అధ్యక్షులు ప్రిన్సిపల్ మాట్లాడుతూ 1948లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో 1950 నుంచి ప్రతి ఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తూ ప్రభుత్వాలు ప్రభుత్వేతర సంస్థలు ప్రజారోగ్య సమస్యలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని నేటి యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని మారుతున్న అలవాట్లతో కంటి నిండా నిద్ర, పోషకాహారం కరువైందని, ఈ నేపత్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజున



మంచి అలవాట్లను అలవర్చుకోవాలని మన ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిజ్ఞత చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో సంస్థ ప్రతినిదులు, కళాశాల అధ్యాపక బృందం శ్రీమతి కవిత, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆత్మకూర్ఎస్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలో మండల పార్టీ అద్యక్షులు పందిరి రాంరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బీజేపీ జెండాలను ఎగురవేశారు. పందిరి మాదవరెడ్డి, పాటి కరుణాకర్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, అస్లాం లింగరాజు, కృష్ణమూర్తి, నగేష్, మోరపాక లింగయ్య, భయ్యా లింగయ్య, నాగార్జున, కోటేష్, తూడి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**డిండి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** వీర హనుమాన్ విజయయాత్ర చెన్న కేశవ దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్వహించిన హనుమాన్ శోబయాత్ర కన్నుల పండుగగా జరిగింది. కోలాట కళాకారులతో పెద్ద ఎత్తున బక్తజన సమూహంతో చేపట్టిన ఈ యాత్ర కార్యక్రమం చెన్న కేశవ దేవాలయం నుండి ప్రారంభించబడి పట్టణమంతా సందడిగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్తానిక సర్పంచ్ మేకల సాయమ్మ, ఉపసర్పంచ్ నూకం వెంకటేశ్, ఎంపీటీసీలు ఏటి రాధిక, బుషిపాక వెంకటయ్య, వివిధ పార్టీల నాయకులు మేకల కాశన్న, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎటి కృష్ణ, గిరమోని శ్రీను, పొలం ఈశ్వరయ్య, భయ్యా మల్లయ్య, పున్న దినేష్, సంతోష్, జూలూరి మహేస్, హనుమాన్ కేశవులు, వంగాల రఘుమారెడ్డి, నల్లగంతుల వెంకటయ్య, విజయ్, సైదా, వావిళ్ల అంజి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది

**తుంగతుర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తోందని బీజేపీ మండల పార్టీ అద్యక్షులు గాజుల మహేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా



జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2024లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని కేసీఆర్ కుటుంబాన్ని ప్రశ్నించేందుకే బీజేపీ రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్‌పై అక్రమ కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. 2024లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే రానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్‌రావు, ఎంపీటీసీ ఉప్పల పద్మ లింగయ్య, ఎఫ్ఎస్సీఎస్ డైరెక్టర్ పెండెం యాదగిరి, మండల పార్టీ కార్యదర్శి నెల్లూరు ప్రకాశ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, పులిపంపుల సైదులుగౌడ్, వడ్లకొండ శ్రీనివాస్, కనకయ్య, ఎల్లయ్య, రవి, రఫీక్, సుధాకర్, బీజేవెఎం నాయకులు పొడేటి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**ఆలేరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపాలిటీ కేంద్రం లో నాలుగో వార్డు కాటమయ్య నగర్‌లో 180 బూత్ అద్యక్షులు అయిలి సందీప్‌గౌడ్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సబ్యులు కమిటీకారి కృష్ణ, జిల్లా నాయకులు తునికి దశరథ, సముద్రాల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు పులిపలుపుల మహేష్, కటకం రాజు, పట్టణ ఉపాధ్యక్షులు కల్లెం రాజు, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**తుంగతుర్తి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తాసిల్దార్ రాంప్రసాద్ అన్నారు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన ముస్లిం మత



పెద్దల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపీణీ చేసే నూతన వస్త్రాలతో పాటు ఇఫ్తార్ విందు కార్యక్రమాలపై ముస్లిం మత పెద్దలతో చర్చించారు. శాలిగౌరారాం, అడ్డగూడూరు, మోత్కూర్, తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, మండలాల ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 1500 జతల నూతన వస్త్రాలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇఫ్తార్ విందుకు అయ్యే డబ్బును త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మైముద్ అలీ, మత గురువు అబ్దుల్ ఆహద్, ఎండీ మజీద్, ఎస్కే సైదా, బాబా, షర్బుద్దీన్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## అంధత్వాన్ని దూరం చేయడానికే కంటి వెలుగు

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజల్లో ఉన్న అందత్వాన్ని దూరం చేయడానికే కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. గురువారం దూపహాడ్ గ్రామంలో కంటి వెలుగును ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పతకాలను చేపట్టిన ప్రజల మన్నలను పొందుకున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలాగా సంక్షేమ పథకాలు అమలు చేయబట్టే దేశ ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీ, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సోమయ్య, జయ వీరయ్య, పంచాయితీ కార్యదర్శి విజయ్‌కుమార్, వార్డు సభ్యులు అరవిందు, శిరోమణి, విఓఏ దూత శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది వెంకటరమణ, ఏఎన్ఏంలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఇద్రిస్ అలికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



**ఆలేరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ఆలేరు ఎస్ఐ ఇద్రిస్ అలీ జన్మదినం సందర్భంగా గురువారం రోజున ఆలేరు ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేంద్ర చారి ఆధ్వర్యంలో ఎస్ఐ ఇద్రిస్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఉపేంద్ర చారి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆశీస్సులు ఎల్లవేలలా ఉండాలని, ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అరె బానుప్రసాద్, ట్రెజరర్ గుండు మహేందర్, ఉపాధ్యక్షులు యేలుగల కుమారస్వామి, ముల్లెక్కల రవికుమార్, కుక్ల సిద్దులు, సీస సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంజయ్య జన్మదిన వేడుకలు

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ జిల్లా నాయకులు, జెడ్పీటీసీ అనిత బర్త మామిడి అంజయ్య పుట్టినరోజు వేడుకలను వివిధ గ్రామాలతో పాటు సూర్యాపేటలోని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి క్యాంప్



కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జగదీష్‌రెడ్డి అంజయ్యకు శుభాకాంక్షలు తెలియజేసి కేక్‌కట్ చేసి ఆశీస్సులు తెలిపి కేక్ తినిపించారు. అంజయ్య సతీమణి అనిత సమక్షంలో మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో స్థానిక సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంజయ్య పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, మండల అద్యక్షులు దొంగరి యుగందర్, సూర్యాపేట జెడ్పీటీసీ జీడి బిక్షం, జిల్లా మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, సర్పంచ్ నగేస్, మండల నాయకులు రణపంగ సైదులు, గాయం కరుణాకర్‌రెడ్డి, వ గుగ్గిల సోమయ్య, అరవింద్, వీరయ్య, హరీష్, పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో రాజకీయం చేయడం సరైనది కాదు



**నూతనకల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** విద్యార్థుల జీవితాలతో రాజకీయం చేయడం సరైన పద్దతి కాదని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు బావిబారత పౌరులని, వారి భవిష్యత్తును రాజకీయం చేయొద్దని, వారి జీవితాన్ని రాజకీయం చేసి వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేయొద్దని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీలు వారి స్వలాభం కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఈ పరిస్థితులన్నింటినీ రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని ఈ వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ప్రజలే సమాదానం చెబుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, నాయకులు కట్ట మల్లారెడ్డి, గ్రామశాఖ అద్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్, ముగుల్ల వెంకన్న, ఇమ్మారెడ్డి, మహేష్‌రెడ్డి, కేశవాచారి, లింగారెడ్డి, భాను, మహేస్ పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి రూ.15,116లు అందజేత

**తుంగతుర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గాజులగూడెం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం రైతు సేవా సహకార సంఘం సీఈఓ వందనపు వెంకటేశ్వర్లు తన భార్య వందనపు పద్మ జ్ఞాపకార్థం రూ.15,116లు విరాళంగా గురువారం ఉత్సవ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు గాజుల యాదగిరి మాట్లాడుతూ గుడి నిర్మాణం కోసం అడగగానే విరాళం అందజేసిన వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## చౌటుప్పల్ బ్లాక్, మండలం, మున్సిపల్ కాంగ్రెస్ కమిటీల నియామకం

చౌటుప్పల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రూపులకు అతీతంగా పనిచేయాలని డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్, మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీలను టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు. చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా లక్కారంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా పంతంగి గ్రామానికి చెందిన బోయ దేవేందర్, మున్సిపల్ కమిటీ అధ్యక్షునిగా తాళ్లసింగారంకు చెందిన సుర్వి నర్సింహాగౌడ్‌ను నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు. కాగా తమ నియామకానికి సహకరించిన టి.పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి, చల్లమల్ల కృష్ణారెడ్డి, పాల్వాయి స్రవంతిరెడ్డి, రాజీవ్ ట్రస్టు చైర్మన్ డా॥రావుల మాధవరెడ్డి, నియమించిన డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం నిత్యం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మండలం వ్యాప్తంగా గురువారం హనుమాన్ విజయోత్సవ ర్యాలీలు కన్నుల పండుగగా నిర్వహించారు. మున్సిపాలిటీలోని పాటిమీది ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్‌లు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సందగళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఊడుగు రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, కొయ్యడ సైదులుగౌడ్, ఆలె నాగరాజు, పోలోజు శ్రీధర్‌బాబు, కొరగోని లింగస్వామి, బొడిగె బాలక్రిష్ణ, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, తాడూరి పరమేష్, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బత్తుల విప్లవ్ కుమార్, దండ అరుణ్‌కుమార్, బొద్దు శ్రీనివాస్‌శెట్టి, తోర్పునూరి నర్సింహా, కుక్కల నర్సింహా, పెద్దిటి బుచ్చిరెడ్డి, ఉప్కాగుల శ్రీశైలం, రవ్వ విజయ్ కుమార్ పెద్ద సఖ్యలో హనుమాన్ భక్తులు తదితరులున్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా లింగోజిగూడెంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో దాసోజు భిక్షమాచారి, పిల్ల బుచ్చయ్య, కడారి ఐలయ్య, ఊదరి రంగయ్య, టి.నర్సింహా, అంజిరెడ్డి, యాదిరెడ్డి, వెంటకేశం, గణేష్, కిష్టయ్య, పోలెపల్లి ముత్యయ్య, యాదయ్య, లక్ష్మయ్య, మల్లేశం, సాయి, నర్సింహా, బత్తిని దాసు, శేఖర్‌రెడ్డి, ఊషయ్య తదితరులున్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బీబీనగర్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)

భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ వేడుకలు గురువారం బిజెపి మండల కమిటీ అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే కాక తెలంగాణ రాష్ట్రంలో కూడా రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేసిఆర్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను కప్పి పుచ్చుకునేందుకే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అరెస్టు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, బోయపలిల గోపాల్‌రెడ్డి, ఇంజమూరి రవిభాకర్, పొట్ట నవీన్, వెంపటి సుదర్శన్, సోమారం శంకర్, కోరిమె శ్రీకాంత్, డీకొండ సత్యనారాయణ, రాజేందర్, విజయ్ భాస్కర్‌రెడ్డి, సతీష్ నాయక్, వరంకుశం, ఉప్పలాచారి, రత్నం, కృష్ణ,



చంద్రయ్య, నర్సింహా, బర్ల ఐలయ్య, ఆంజనేయులు, బుయ్య సంతు మద్దూరి జంగయ్య, రవి, శ్రీను, భాను తదితరులున్నారు.

**కొండమడుగులో..**

బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కొండమడుగు గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు గ్రామ ఇంచార్జీ ఇటుకపల్లి నరేష్, కో-ఇంచార్జీ కడెం పాండురంగం, బూత్ కమిటీ అధ్యక్షులు కడెం సాయిప్రసాద్, మోటె మహేష్, కురిమిండ్ల భానుచందర్, పద్మ, సాయి చందర్, భువనగిరి స్వామి, కడెం సాయిలు, నీలం లక్ష్మయ్య, వికలాంగుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు, బిజెవైఎం జిల్లా నాయకులు భువనగిరి సంతోష్, కడెం బీరప్ప, కొప్పుల లక్ష్మారెడ్డి, భాస్కర్, శంకర్, సాయి, రాము, లక్ష్మణ్, శ్రీనివాస్, గణేష్, సాయిరాం, రమేష్, శ్రావణ్, సురేష్, ఆరుముళ్ల బాలరాజు, పెంటబోయిన మల్లేశం, బాల నర్సింహా, మేకల రాజయ్య తదితరులున్నారు.

## అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాల పట్టివేత

చౌటుప్పల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)





చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామ పరిధిలో విశ్వసనీయ సమాచారం మేరకు జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్ మోబైల్-2 వాహనం పోలీసులు అనుమానిత డిసిఎం ఐచర్ బండిని తనిఖీ చేయగా అందులో అక్రమంగా 54 పశువులను గుర్తించారు. యజమాని రవికుమార్ ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లా నుంచి బహదూర్‌పూర్ గోవధకు తరలిస్తున్నట్లు విచారణలో డ్రైవర్ కొల్లి నాగరాజు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన పశువులను జియాగూడ గోషాలకు తరలించి నిందితుడిపై కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. అదే విధంగా మరో విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం తెల్లవారు జామున వలిగొండ క్రాస్ రోడ్డులో అశోక లీలాండ్ కంటైనర్‌ను తనిఖీ చేయగా అందులో సుమారు 50 పశువులను అక్రమంగా తరలి స్తున్నారు. ఈ విషయంపై కంటైనర్ డ్రైవర్ ఎండి.జమీల్‌ను విచారించగా జయ మాని ఎండి. అమీరోద్దిన్ ఆదేశాల మేరకు విజయవాడలోని హనుమాన్ జంక్షన్‌లో లోడ్ చేసుకుని హైద్రాబాద్‌లోని బహదూర్‌పూర్ కబేళాకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన గోవులను జియాగూడ గోషాలకు తరలించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఏపూరి సతీష్

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



సంస్థాన్‌నారాయణపురం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఏపూరి సతీష్ నియమితులయ్యారు. ఈ మేరకు టి.పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సూచ నల మేరకు డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. కాగా తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయ కుండా రానున్న ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడతానన్నారు. తన నియామకానికి సహ కరించిన టి.పిసిసి పెద్దలకు, డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఇంచార్జీ చల్లమల్ల కృష్ణారెడ్డి, పాల్వాయి స్రవంతిరెడ్డిలకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మందుగుల బాలక్రిష్ణ, రాసమల్ల యాదయ్య, ఎండి. అక్బర్ అలీ, రత్తిపల్లి యాదయ్య, చిలుకూరి అంజయ్య, నర్సింహా, జక్కిడి చంద్రారెడ్డి, గోపాల్, రమేష్, శ్రీశైలం, నర్సింహా, మైలారం రాములు, కృష్ణ, రమేష్‌బాబు, లింగస్వామి, వరుషురాం, స్వామి, నరేష్, శ్రీను, వంశీ తదితరులున్నారు.

## పేపర్ లీకేజిలో భాగస్వామ్యం అయిన బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలి

చౌటుప్పల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



రాష్ట్రంలో పేపర్ లీకేజీ వ్యవహారాల్లో భాగస్వామి అయిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ కుటుంబాలకు దూరంగా ఉంటూ ఉన్నత ఉద్యోగాల కోసం ఎంతో కష్టపడుతున్న నిరుద్యోగులకు పేపర్ లీకేజీలు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రూ.లక్షలు వెచ్చించి కోచింగ్ తీసుకుని పరీక్షలు వ్రాసిన అనం తరం పేపర్ లీకేజీలు బయట పడటం దారుణమన్నారు. పేపర్ లీకేజీ వెనుక బండి సంజయ్ హస్తం ఉండటం, లీకేజీ స్వయంగా నడిపించడం నిరు ద్యోగులను మోసం చేసినట్లేనని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, బండారు నర్సింహా, గుంటోజు శ్రీనివాసచారి, గద్దం వెంకటేశం, రాగీరు కిష్టయ్య, బొద్దు అంజి రెడ్డి, పల్లె మధుకృష్ణ, ఉప్పలపల్లి బాలక్రిష్ణ, పల్లె శివ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

చౌటుప్పల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామన్నపేట మండలం సిరిపురంకు చెందిన సంగెశెట్టి శకుంతల అలియాస్ చెర్కుపల్లి సుగుణమ్మ(70) తన స్నేహితురాలు ఆటిపాముల విజయమ్మతో కలిసి మేహర్‌నగర్ రోడ్డులో గల మాణిక్యేశ్వరి మాతా ఆలయానికి వెళ్లి వస్తున్నారు. బొర్రోళ్లగూడెం స్టేజి వద్దకు రాగానే జాతీయ రహదారిపై ఎపి 24 టిబి 9205 లారీ అతి వేగంగా వచ్చి ఢీ కొట్టి కొద్ది దూరం ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన ఆమెను చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి వదిన సంగెశెట్టి కళమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పాండు తెలిపారు.



## ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు విశ్రమించం

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు**

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలో నిరుపేదలకు ఇండ్లస్థలాలు సాధించే వరకు విశ్రమించనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు పేర్కొనా న్నరు. ఆయన గురువారం నేరేడుచర్లలో నిరుపేదల సంఘం ఆధ్వ ర్యంలో ఇండ్ల స్థలాల కోసం గత 37 రోజులుగా చేపడుతున్న దీక్షకు సంఘీభావం ప్రకటించిన సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షకు సిపిఐ నిరంతరం అండగా ఉంటుందని అనా న్నరు. మున్సిపాలిటీపరిధిలోని అన్ని వార్డుల్లో సర్వే నిర్వ హించి ఇండ్లు లేనివారిని గుర్తించి అందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తూ ఇంటి నిర్మాణం కొరకు రూ.3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఐ మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.లక్ష్మి, సిపిఐ నాయకులు జానయ్య, ఉదర వెంకన్న, పాత గోపి, మొల్ల ప్రసంగి, నిరుపేదల సంఘం నాయకులు వాసా పల్లయ్య, వాసా కరుణాకర్, హుస్సేన్, మాలాంబి, తమ్మిశెట్టి దుర్గ, లక్ష్మయ్య, తండా సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి వ్యవస్థాపక దినోత్సవం

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త



నేరేడుచర్లలో గురువారం భారతీయ జనతాపార్టీ 43వ వ్యవస్థాపక దినో త్సవాని న్న ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బాల వెంకటేశ్వర్లు జెండా ఎగురవేసి అనంతరం మాట్లాడుతూ దేశంలో అత్యధిక సభ్యత్వ ్వం, ప్రజాదరణ కలిగిన పార్టీ భారతీయ జనతాపార్టీ అని, మూడు ఎంపి సీట్ల నుండి 303 ఎంపిలతో అత్యధిక మెజా ర్టీతో బిజెపి వరుసగా రెండవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని, తెలంగాణలో రాబోయే ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలిచి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులుకొత్తూరు వెంకటేశ్వర్లు, పట్టణ, మండల ఉపాధ్యక్షులు ఉరిమళ్ల రామ్మూర్తి, పల్లెపంగ వీరబాబు, ప్రధాన కార్యదర్శులు కొణతం నాగిరెడ్డి, దిద్దకుంట్ల విజయరెడ్డి, కార్య దర్శులు రాజేష్‌రెడ్డి, తాళ్ల నరేందర్‌రెడ్డి, కాల్వ సైదులు, కో టేశ్వరరావు, కాంపెల్లి నారాయణరెడ్డి, కొదమగుండ్ల వెంకటయ్య, జొన్నలగడ్డ శ్రీను, కడియం సతీష్, వెన్నం సు రేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి లయన్స్‌క్లబ్ ఆపన్న హస్తం

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని శివాజీనగర్‌కు చెందిన దివ్యాంగురాలు రెడ పంగు సైదమ్మ నడవలేని స్థితిలో ఉన్నవిషయాన్ని గమనించి గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రైసైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్య నారాయణరెడ్డి మాట్లా డుతూ సైదమ్మకు ఈ ట్రైసైకిల్ నిత్యజీవితంలో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. అవసరమైన వారికి సహాయం అందించడంలో లయన్స్ క్లబ్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి జల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జిలకర రామ స్వామి, మాజీ అధ్యక్షులు బట్టు మధు, డైరెక్టర్లు కర్రి సూర్యనారాయణరెడ్డి, లింగనబోయిన రామకృష్ణ, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలంటూ కాంగ్రెస్ ఆందోళన

దామరచర్ల ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ఐకెపి సెంటర్‌ను ఓపెన్ చేసి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలంటూ గురువారం దామరచర్ల మండలకే ంద్రంలోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డులో రైతులు నిల్వ చేసిన ధాన్యం కుప్పలను పరిశీలించారు. పంట చేతికి వచ్చి దాదాపు 15రోజులు అవుతున్నా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. ఆకస్మిక వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లు ఏరా ్పటు కూడా చేయకపోవడం, రేయింబవళ్లు ధాన్యం కుప్పల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫ లమయ్యారని బిఎల్ఆర్ అన్నారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే భారాస సర్కార్ ఇంతవరకు రుణమాఫీ చేయలేదని, ఉచితంగా యూరియా అందించలేదని, సబ్సిడిపై యంత్రపరికరాలు ఇస్తామని మొండిచేయి చూపుతుందన్నా రు. అనంతరం అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బంటు కిరణ్, చల్లా అంజిరెడ్డి, భాష్యనాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న, సిద్ధునాయక్, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు, గాలం వినోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా పవళింపు సేవా ఉత్సవం

మేళ్ళచెరువు ఏప్రిల్ 6 ప్రభాతవార్త



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల లక్ష్మి నరసింహస్వామివారి వార్షికోత్సవాల కార్యక్రమాలలోభాగంగా గురువారం పవళింపుసేవ ఉత్సవ కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. సుప్రభాతసేవ, నిత్యార్చన, నిత్యహోమములు, నిత్యపూర్ణాహుతి, బలి హరణ, వసంతోత్సవం, శ్రీచక్రస్నానము, మహాపూర్ణాహుతి, 108 కల శములతో అభిషేకములు, శ్రీపుష్పయాగము, ద్వాదశఆరాధన, వాహనో త్సవలు, దోపుఉత్సవములు, ధ్వజావరోహణ, ద్వాదశప్రదక్షణములు, సప్తహారతులు, 12 రకాల ప్రసాదముల నివేదన, దైవనామస్మరణ, భజనలు, గుడిసేవలు వైభవంగా జరిగాయి. ముత్తవరపు హరిబాబు రమాదేవి దంపతుల సారధ్యంలో భక్తులందరికీ అన్నప్రసా ద వితరణ, భోజనసౌకర్యం కల్పించారు. శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి నాట్య కళామండలి వారిచే శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమాలలో ముత్తినేని సైదేశ్వరరావు, సుదర్శన ం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రాఘవాచార్యులు, నర్సింహాచార్యులు, రంగభట్ట రాచారు ్యలు, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుం జయశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌రంగంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు రిజర్వేషన్లు పెట్టాలి

హుజూర్‌నగర్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ప్రపంచీకరణ, సరళీకృత ఆర్థిక విధానాలు రావడం, పారిశ్రామీకీకరణ వేగవంతంగా జరగడం వలన ప్రైవేట్‌రంగంలో రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తుండటం వలన ఈ ప్రైవేట్‌రంగంలో కూడా రాష్ట్ర జనాభాలో 85 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఏర్పాటు చేసి ఉద్యోగావకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం (టిపియుఎస్) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండు రాంబాబుగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం హుజూర్‌నగర్‌లో సంఘం పోస్టర్ క్యాలెండర్‌ను విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలు తెలంగాణలో పరిశ్రమల స్థాపనకై ఇక్కడ వనరులు, ప్రభుత్వం ఇచ్చే రాయితీలుపుచ్చుకుంటూ ఉద్యోగాలలో మాత్రం అధికశాతం నాన్ లోకల్ వారికి కల్పిస్తూ తెలంగాణలోని నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం దీని పరిష్కారానికి ప్రైవేట్ పబ్లిక్ కమీషన్ ఏర్పాటు చేసి తెలంగాణలోని నిరుద్యోగులకు అన్యాయం జరగకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెపంగు శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు ఆకారపు నర్సింహా చారి, ప్రధాన కార్యదర్శి మామిడి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గుండెపంగు బాబు, గనగంటి వెంకటేశ్వర్లు, గణేష్, నరేష్ పాల్గొనా న్నరు.

## ఇంటింటికి సిపిఐ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**- సారెడ్డి పాపిరెడ్డి**

మేళ్ళచెరువు ఏప్రిల్ 6 ప్రభాతవార్త




మండలకేంద్రమైన మేళ్ళచెరువులో గురువారం జరిగిన సిపిఐ మండల సభలో ముఖ్య నాయకులు, మండల కార్యదర్శి సారెడ్డి పాపిరెడ్డి మాట్లా డుతూ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు, ప్రజలకు సహాయపడేందుకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి సిపిఐ వాల్‌పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. మండల ప్రజల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సభలో ఉస్తేల నారాయణరెడ్డి, గొంగరెడ్డి భద్రారెడ్డి, ఉప్పుతల కోటమ్మ, యలమంద, మల్లయ్యతో పాటు అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిఎస్ ఆర్టీసి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త

నేరేడుచర్లలో ప్రయాణీకుల దాహార్తిని తీర్చడం కోసం టిఎస్ ఆర్టీసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ ఆర్టీసి డిఎం పాల్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల, ప్రయాణీకుల దాహార్తిని తీర్చ డం కోసం రోజు రోజుకు పెరిగిపోతున్న ఎండ తీవ్రతకు ప్రయాణీకులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి స్థానిక మిర్యాలగూడ బస్టాప్ వద్ద ఈ చలివే ంద్రాన్ని ఏరా ్పటు చేసినట్లు తెలిపారు. ఈ చలివేంద్రం నిర్మాణానికి రూ.6వేల ఆర్థిక సహాయాని న్న నేరేడుచర్ల మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్ విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీ సి సిబ్బంది జనార్ధన్, కళ్యాణ్, శ్రీనివాస్, సైదులు, అంతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోదాడ రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1980లో స్థాపించిన బిజెపి అంచెలంచెలుగా ఎదుగుతూ దేశంలో 19 రాష్ట్రాల్లో అధికారం చేపట్టి నరేంద్ర మోదీ నాయకత్వంలో అవినీతిరహిత పాలన అందిస్తూ దేశం అన్ని రంగాల్లో దూసుకుపోయే విధంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేంత వరకు పోరాడాలని కార్యకర్తలచే ఆమె ప్రతిజ్ఞ చేయించారు. అ ంబేద్కర్ నగర్‌లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనగాల వెంకట్రామయ్య, వంగవీటి శ్రీనివాసరావు, చలిగంటి ప్రమీల, వంగాల పిచ్చయ్య, దేవరశెట్టి సత్యనారాయణ, మునగాల శ్రీనివాస్, వెలిదోలు చిట్టిబాబు, చిలుకూరి శ్రీను, ఖాజాబీ, చల్లా వినాయకరావు, పెనుగొండ శ్రీను, విశ్వేశ్వరరావు, బ్రాహ్మణపల్లి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతర ం స్వీట్లు పంపిణీ చేశారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

కోదాడ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ప్రశ్నాపత్రం లీకేజీ విషయంలో ప్రధాన నిందితుడిగా వ్యవహరించిన బండి సంజయ్ దిష్టిబొమ్మను గురువారం బిఆర్‌ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షుడు పాష ఆధ్వర్యంలో పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిజెపి స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వం మీద బురద జల్లే ప్రయత్నాలు చేసే క్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రాష్ట్రంలో మతకల్లోలాలు సృష్టించి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూ పైశాచిక ఆనందం పొందడమే బిజెపి లక్ష్యమన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్‌వి పట్టణ అధ్యక్షుడు వంశీ, కార్యదర్శి బత్తుల ఉపేందర్, అఖిల్, ఆసిఫ్, వంశీ, తరుణ్, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కోదాడ రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



కోదాడ పురపాలక సంఘ పరిధిలోని 10వ వార్డు కోమరబండలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురపాలక సంఘ వ్యాప్తంగా గుత్తేదారులు చేపట్టిన పనుల్లో తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, కోమరబండలో రూ. 81 లక్షలతో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ బ్రిడ్జి వలన గ్రామ ప్రజల వ్యవసాయ మార్గానికి ఇబ్బందులు కలగకుండా ప్రమాదాలకు గురి కాకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ పిచ్చయ్య, ఏఈ అంజలి, మామిడి రామారావు, వార్డు ఆఫీసర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సిపిఐ ప్రచార కార్యక్రమం

అనంతగిరి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



సిపిఐ పార్టీ చేపట్టనున్న ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని శాంతినగర్‌లో గ్రామంలో నిర్వ హించిన సిపిఐ గ్రామశాఖ సమావేశంలో ఆయన నాయకులతో కలిసి ఇంటింటికి సిపిఐ గోడప త్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈ నెల 14 నుండి మే 14 వరకు సిపిఐ శ్రేణులు ఇంటింటికి సిపిఐ కార్య క్రమాన్ని చేప ట్టాలన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ప్రతి గడపకు సిపిఐ కార్యకర్తలు వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం భవిష్యత్ పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 14న కోదాడలో ప్రారంభమయ్యే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## బిఎస్పీ బలోపేతానికి కృషి

కోదాడ రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేది బహుజన సమాజ్ పార్టీయేనని, ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరం పోరాడేది డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అని బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనంతగిరి మండలానికి చెందిన పలువురు బీసీ యువకులు నూకల గోపాలస్వామి యాదవ్ ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నీలి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం సాధించే దిశగా యువకులు పార్టీలో చేరుతున్నారన్నారు. చాలా మంది వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు బహుజన సమాజ్ పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్నారని సందర్భం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి ప్రభు, చింత మహేష్, బండి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

అనంతగిరి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ తెలిపారు. మండల పరిధిలోని త్రిపుర వరం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో గురువారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు 109 మంది విద్యార్థులకు గాను 109 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

కోదాడ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలు పట్టణంలో ప్రశాంతంగా జరుగుతున్నట్లు కోదాడ డివిజనల్ విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ పేర్కొన్నా రు. పట్టణంలోని 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం జరిగిన హిందీ పరీక్షకు గాను 2194 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2187 మంది హాజరు కాగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. సిసి రెడ్డి విద్యానిలయం పరీక్షా కేంద్రంలో ఒకరు, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పరీక్షా కేంద్రంలో ఒకరు, కట్టా శ్రీ సాయి భవాని మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో ఒకరు, తేజ టాలెంట్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ముగ్గురు, ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ఒక విద్యార్థి పరీక్షలకు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. మూడవ రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. ఎటువంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర

కోదాడ రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



పట్టణంలో భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని శ్రీరంగాపురంలో గల ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపి విహెచ్‌పిఎస్, భజరంగ్‌దళ్ నాయకులు స్థానిక బిజెపి నాయకులతో దేవాలయం నుండి జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమంతుడు లంకను దహనం చేసి విజయం సాధించి వచ్చిన రోజు ఈ రోజన్నారు. అనంతరం పట్టణంలో ఆంజనేయస్వామి చిత్రపటంతో బైక్ ర్యాలీతో ఊరేగింపుగా నినాదాలు చేస్తూ ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదా సురేష్, భజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ యాదా నవీన్, అంబటికర్ర వెంకటేష్, బొలిశెట్టి కృష్ణయ్య, సాతులూరి హనుమంతరావు, ఎరగాని రాధాకృష్ణ, ఆర్ఎస్ఎస్ నాయకులు దండాల సీతారాంరెడ్డి, ఎరగాని పవన్, రచ్చ సతీష్, బుద్దె వంశీకృష్ణ, కనగాల అయ్యప్ప, నూనె శశిధర్, ఒరుగంటి సాయి పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

కోదాడ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు గురువారం పట్టణంలోని సాయిబాబా థియేటర్ వద్ద, ఖమ్మం రోడ్డు శివసాయి నగర్, ఖమ్మం క్రాస్‌రోడ్డులో, బస్టాండ్ వద్ద బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ రెండు సీట్లతో ప్రారంభమైన బిజెపి ప్రస్తుతం 330 పార్లమెంట్ సీట్లతో ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిందన్నారు. పార్టీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలంగాణలో ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అక్కిరాజు యశ్వంత్, బొలిశెట్టి కృష్ణయ్య, యాదా రమేష్, సాతులూరి హనుమంతరావు, దుగ్గి వెంకటేష్, చల్లా వెంకటకృష్ణ, పోల సురేష్, వినయ్, భాగ్యలక్ష్మి, పిడతల శంకర్, పిచ్చయ్య, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య విద్యార్థి సంఘాలు ధర్నా

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు భద్రత కరువైందని అందుకు పూర్తి బాధ్యత ఎస్ఓ దేవని ఆమెను విధుల నుంచి సస్పెండ్ చేయాలంటూ గురువారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పాఠశాలలో ఎస్ఓ వారానికి రెండు రోజులు మాత్రమే పాఠశాలకు వస్తుందని రాత్రి సమయంలో పూర్తి బాధ్యత వహించాల్సిన ఎస్ఓ పాఠశాలలో ఉండటం లేదని ఆగంతకులు పాఠశాలలోనికి వచ్చిన విద్యార్థులతో అగాయిత్యాలు చేయడానికి ప్రయత్నిస్తున్న పట్టించుకునే నాథుడే లేదని ఆరోపించారు. పాఠశాలలో కనీస మౌలిక వసతులు కూడా సరిగ్గా లేవని వాపోయారు. ధర్నా చేసిన వారు ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు రమావత్ లక్ష్మణ్ నాయక్, కొ ర్ర నాగరాజు నాయక్, కొత్త అఖిల్, రమావత్ సేవానాయక్, ఎండి ఖదీర్, కోటేష్ తదితరులున్నారు.

# రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి



*చిట్యాల రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

బీజేపి అంటే సీఎం కెసిఆర్‌కు భయం పట్టుకుందని అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని, రానున్న ఎన్నికల్లో అవినీతి, నిరంకుశ, కుటుంబ పాలనను అంతం చేసి రాష్ట్రంలో కమలాన్ని వికసించేలా చేస్తామని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సంక్షేమం, దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోయేందుకు 1980లో మాజీ ప్రధాని వాజ్‌పేయి అధ్యక్షతన బిజెపి ఏర్పడిందని తెలిపారు. నాడు రెండు సీట్లతో ప్రస్థానం ప్రారంభించిన బిజెపి నేడు దేశంలో తిరుగులేని శక్తిగా ఎదిగిందన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను, ప్రతిపక్ష నేతలను అణచివేస్తూ సీఎం కెసిఆర్ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలను అవలంభిసు ్తందన్నారు. గత ఎన్నికల్లో సీఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజి నేపధ్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమంగా అనరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇటీవల మహిళల పట్ల చేసిన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని, రానున్న ఎని ్నకల్లో బిఆర్ఎస్ పతనం నకిరేకల్‌తోనే మొదలవుతుందన్నారు. అనంతరం గ్రామానికి చెందిన యువకుడు సర్గాల సత్యనారాయణ పార్టీలో చేరారు. ఆయనకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శేపూరి రవీందర్, నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, మండల ప్రధాన కార్యదర్శి బొడిగె లక్ష్మయ్యగౌడ్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజా వాసుదేవ్, గరిషె రవికాంత్, నర్సింగ్ వెంకటేష్‌గౌడ్, రాచకొండ నరేష్, గరిషె లింగస్వామి, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, వార్డు సభ్యులు గరిషె శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇంచార్జి నీల నర్సింహ, నాయకులు మైల పరమేష్, గంజి గోవర్ధన్, సోమగోని నర్సింహ, బుస్సు నర్సింహ, గోపగోని అంజయ్య, సిందం లింగస్వామి, పెద్దగోని అంజన్, అన్నెబోయిన స్వామి, కుంభం శేఖర్, రెడపాక రాజశేఖర్, అచ్చిన వెంకటేష్, బత్తుల స్వామి, సర్గాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పిటీసి శేపూరి రవీందర్ ముఖ్య అతిధిగా హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గద్దెనెక్కి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చని సీఎం కెసిఆర్‌ను గద్దె దించేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో నిజాం నిరంకుశ పాలన అంతమొందించాలంటే ప్రజలు బిజెపిని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, మండల ప్రధాన కార్యదర్శి బాతరాజు గణేష్, మాస శ్రీనివాస్, చెన్నోజు సాయి కిరణ్‌చారి, దేవనగోని మహేష్, బల్గూరి వెంకటేష్, ఆవుల లింగస్వామి, ఆవుల శ్రీశైలం, స్వామి, గిరి, మల్లేష్, గోపగోని మహేష్, సురేష్, చింతకాయల సాయి, వంశీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



**ఎలికట్టె గ్రామంలో.....**

మండలంలోని ఎలికట్టె గ్రామంలో బిజెపి ఆవిరా ్భవ దినోత్సవ వేడుకలను పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి సందీప్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొలనుకొండ మదన్‌మోహన్, దుబ్బాక నవీన్‌రెడ్డి, చెరుకుపల్లి నాగరాజు, సోమనబోయిన విఘ్నేష్, గునగంటి రాఘవేంద్ర, ఉయ్యాల సుమంత్, కొండ రమేష్, లింగస్వామి, రాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చిట్యాల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షుడు కూరేళ్ల శ్రీను ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో కార్యకర్తలు, నాయకుల త్యాగాల వల్లే ఈ రోజు ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా గుర్తింపు పొందిందన్నారు. ప్రతి కార్యకర్త రానున్న ఎన్నికల్లో గోల్కొండ కోటపై బిజెపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, నియంతృత్వ కుటుంబ పాలన నుండి విముక్తి కోసం తెలంగాణలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అవినీతిని అంతమొందించడానికి కొనసాగుతున్న ఈ పోరాటంలో నేను భాగస్వామిని అవుతానని పార్టీ నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కోళ్ల స్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్, మల్లేష్, మహాలింగం, అశోక్, జిట్టా కృష్ణ, ఇమ్మడి విజయ్, కుక్కల నాగరాజు, జిట్టా విష్ణు, నరేష్, నవీన , పాల శివ, పురం ప్రశాంత్, తీగల శివ, మాస నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో ఆగనున్న వందే భారత్ రైలు

*చిట్యాల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

సికింద్రాబాద్ - తిరుపతికి మధ్య నడవనున్న వందే భారత్ రైలు శనివారం మద్యాహ్నం చిట్యాల రైల్వే స్టేషన్‌లో ఆగుతుందని చిట్యాల రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్ తెలిపారు. చిట్యాల పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాలు, మండలాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి వందే భారత్ రైలుకు ఘనస్వాగతం పలకాలని ఆయన కోరారు. శనివారం మద్యాహ్నం 12:30 - 1:00 గంటల మధ్య చిట్యాల రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుందని తెలిపారు.


## శ్రీ ఆంజనేయస్వామి దుకాణాలకు బహిరంగ వేలం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

మండలంలోని వెలిమినేడు గ్రామంలో జాతీయ రహదారి పక్కనే వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద 2023-24 సంవత్సరానికి కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, కూల్‌డ్రింక్స్ అమ్మకం, కొబ్బరి చిప్పలు సేకరించుకుని హక్కుకై ఈ నెల 11న ఉదయం 11:30 గంటలకు దేవస్థాన కార్యాలయం నందు టెండర్, బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచే వారు 2023, మే 10 నుండి 2024, మే 9వ తేదీ కాలపరిమితికి గాను రూ. 2 లక్షల డిడి లేదా నగదు డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు.

## భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన అనుమోజు మణెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్ గురువారం మృతురాలి నివాసానికి వెళ్లి మణెమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేల నగదును భాదిత కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, నాయకులు అంశాల సత్యనారాయణ, దేశబోయిన మల్లేష్, ఉంగరాల పటేల్, కరూద్రి మల్లారెడ్డి, ఆరూరి నర్సింహ, కూరాకుల సురేష్, అంశాల శ్రావణ్, కూరాకుల సుధీర్, కొప్పుల నవీన్‌రెడ్డి, చిరగోని శ్రీశైలం, గోలి నరేష్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే చిరుమర్తి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

పేదల సంపూర్ణ ఆరోగ ్యమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజల నేత్ర సమస్యలను దూరం చేసేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. సీఎం కెసిఆర్ సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కేంద్రంలోని బిజెపి కుట్రలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్యయాదవ్, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్,



ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్యగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, వైద్యాధికారి గట్టు కిరణ్‌కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో చిరుమర్తి ప్రత్యేక పూజలు

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వెలిమినేడు గ్రామ పరిధిలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ పురోహితులు వల్లూరి లక్ష్మీ నరసింహమూర్తి శర్మ ఆయనకు స్వామి వారి వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఆరూరి శ్రీశైలం, నాయకులు రుద్రారపు శ్రీను, పైళ్ల రఘుమారెడ్డి, యాకారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్‌లోకి వరద నీరు రాకుండా జాగ్రత్తలు వహించాలి:

## ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 6:
హాలియా వ్యవసాయ మార్కెట్‌లోకి అకాల వర్షాల వల్ల వరద నీరు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే నోముల భగత్ సూచించారు. గురువారం మార్కెట్ యార్డును పరిశీలించి అధికారులను పలు సూచనలు చేశారు. మార్కెట్‌యార్డులో రైతులు పోసిన ధాన్యానికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వారి వెంట కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్,



కొండ రమేష్, వెంకట్‌రెడ్డి, సురభి రాంబాబు, జింకల ప్రసాద్, చెన్నయ్య, దొరేపల్లి వెంకన్న, సింగారం మహేష్, చెరుకుపల్లి చంద్రశేఖర్, తరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 6:
హాలియా మున్సిపాలిటీ 8వ వార్డు అనుములలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు భగత్‌ను శాలువాలతో సన్మానించారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపును కోలాటాల నడుమ అంగరంగవైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్,



కొండ రమేష్, వెంకట్‌రెడ్డి, సురభి రాంబాబు, జింకల ప్రసాద్, చెన్నయ్య, దొరేపల్లి వెంకన్న, సింగారం మహేష్, చెరుకుపల్లి చంద్రశేఖర్, తరి వెంకటయ్య, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం:

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 6:
అన్ని సమస్యలు పరిష్కారం కావాలంటే అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఐక్య ఉద్యమం చేసినట్లైయితే సాధించుకోవచ్చని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం హాలియా ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయులచే ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అనుముల, పెద్దవూర, తిరుమలగిరి(సాగర్), నిడమనూరు మండలాల ఉపాధ్యాయులు వివిధ రకాల సమస్యలను ప్రస్తావించగా వారికి సమాధాన పరిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలంటే అందరూ కలిసి కట్టుగా ఉద్యమించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా కార్యదర్శులు రాజు, వెంకన్న, విజయలక్ష్మి, రమాదేవి, మండల విద్యాధికారి బాలు, మన్నెం



వెంకటేశ్వర్లు, రవీందర్, సయ్యద్‌మీయా, కృష్ణ, సైదులు, మోతీలాల్, సైదులు, వెంకట్‌రాంరెడ్డి, షర్ఫుద్దీన్, వీరాసింగ్, ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్, సునీత, సరిత, రజియాబేగం, సీఆర్‌పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న అర్వపల్లిలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయండి

తిరుమలగిరి 06 ప్రభాతవార్త



పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 8న అర్వపల్లి జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఈదుల వీరపాపయ్య కోరారు. గురువారం తిరుమలగిరి మార్కెట్ యార్డులో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస పాలన వద్దు ఇంటి పాలన ముద్దు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బుడగ మల్లేష్‌యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్కరాజు తిరుపతి, గుండెబోయిన ఆంజనేయులు, సామాజిక తెలంగాణ రాష్ట్ర నాయకులు దాడిపల్లి వెంకట్, దళిత శక్తి పురం డిసిప్సి నాయకులు ధనుంజనేయులు, రమేష్, నర్సయ్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసన తెలిపే స్వేచ్ఛ కూడా లేని బంగారు తెలంగాణ

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త




మన బంగారు తెలంగాణ రాష్ట్రంలో నిరసన తెలిపే స్వేచ్ఛ కూడా లేదని, అన్యాయం జరిగితే ప్రశ్నించే హక్కు కూడా లేకుండా గడీల పాలనలో ప్రాథమిక హక్కులను కూడా అణచివేస్తున్నారని నార్కట్‌పల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోరివి శంకర్ , జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెబోయిన రమేశ్‌లు అన్నారు.కష్టపడి చదివిన విద్యార్థులకు జరిగే అన్యాయానికి ఇదేమి పాలన అని ప్రశ్నించినందుకు అక్రమ కేసులు పెట్టి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ను అరెస్టును ప్రశ్నించే గొంతును నొక్కడమేనని ఆయన అరెస్టు పట్ల నిరసన తెలుపకుండా మండల భాజపా నాయకులను బుధవారం పోలీసులు అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించగా వారు పోలీస్ స్టేషన్ ముందే నిరసన తెలుపుతూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.అరెస్టయిన వారిలో నియోజకవర్గ, జిల్లా, మండల బిజెపి నాయకులు నడింపల్లి శ్రవణ్ కుమార్, మునుకుంట్ల గణేష్, పిట్టల నాగన్న, అక్కెనపల్లి సత్తయ్య, అంతటి రవి పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల్లో చల్లని నీటి క్యాన్‌ల ఏర్పాటు

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 6
: రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అనుముల మండల శాఖ ఆధ్వర్యంలో హాలియాలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు చల్లని నీటి క్యాన్‌లను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సంఘం మండల అధ్యక్షులు పాంపాటి పాండరయ్య మాట్లాడుతూ పరీక్షలు పూర్తి అయ్యే వరకు రోజు 20 క్యాన్‌ల చొప్పున 120 క్యాన్‌లను అందిస్తామన్నారు. అదే విధంగా పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేస్తామని తెలిపారు.



కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వాసుదేవుల పుల్లారెడ్డి, ట్రెజరర్ తుమురుగోటి రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవం

తిరుమలగిరి 06 ప్రభాతవార్త
బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని తిరుమలగిరి పార్టీ కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామ చంద్రయ్య పార్టీ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సిద్ధాంతాల మూలంగా ఏర్పాటైన పార్టీ ఈరోజు దేశంలో ఘనంగా అభివృద్ధి సాధించిందని రానున్న రోజులలో బిజెపి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులను కూరకుల వెంకటేశ్వర్లు, దీనదయాల్, యాదగిరి,



ఇమ్మడి వెంకటేశ్వర్లు, కొండ సోమయ్య, నిర్మాల మల్లయ్య, యాకపరెడ్డి, బంగారు స్వామి, సుభాష్‌రెడ్డి, వెంకన్న, సోమిరెడ్డి, సోమన్న, జేరిపోతుల శోభరాణిలను సన్మానించారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వినతి

తిరుమలగిరి 06 ప్రభాతవార్త
తిరుమలగిరి మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టులు గురువారం నాడు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి త్వరలోనే తహసీల్దార్‌తో మాట్లాడి ఏర్పాటు చేయిస్తానని



సానుకూలంగా మాట్లాడారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో టియుడబ్ల్యూజె హెచ్-143 జిల్లా ఉపాధ్యక్షుడు సురుగురు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొమ్మిడి సుధీర్‌రెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు మల్లేష్, రాము, సుధీర్, భాస్కర్, గంగాధర్, సుధాకర్, కిషన్, రాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన బంజారా నాయకులు

తిరుమలగిరి 06 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బంజారా సంఘానికి 2 కోట్లతో బంజారా భవనాన్ని మంజూరు చేసినందుకు బంజారా నాయకులు గురువారం నాడు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎస్.రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్, తిరుమని యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య, బంజారా నాయకులు కిష్టునాయక్, దేవా, యాకుబ్, రవి, మహేష్, లక్ష్మణ్, శ్రీనివాస్, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకే లీకేజీలు : ఎమ్మెల్యే గాదరి కిషోర్

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*

కెసిఆర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకే బిజెపి పార్టీ ప్రయత్నిస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకనే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పేపర్ లీకేజీలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. అన్ని ప్రశ్న పత్రాల లీకేజీకి బిజెపి నాయకులకు సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. లీకేజీలను ప్రోత్సహించే నాయకులను అన్ని పరీక్షలు అయ్యేంత వరకు జైల్లోనే పెట్టాలని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించినందుకు సిబిఐ, ఈడిల విచారణ పేరుతో నాయకులను భయభ్రాంతులకు గురి చేయాలనే ప్రయత్నం చేస్తున్నారని తాటాకు చప్పుళ్లకు ఇక్కడ ఎవరు భయపడే వారు లేరని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎలాగైన భయపడుత లేరని కెసిఆర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే మార్గాన్ని బిజెపి నాయకులు ఎంచుకున్నారని చెప్పారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు తిరుమని యాదగిరి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, దూపటి రవిందర్, తాటికొండ సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



# దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

*నార్కట్‌పల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

త్యాగాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీతోనే నిజమైన దేశాభివృద్ధి సాధ్యమని నూతనంగా మండల పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన పాశం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నూతనంగా పార్టీ మండల అధ్యక్ష పదవికి ఎన్నికైన ఆయన తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, నాయకులు కొండేటి మల్లయ్య, జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడారు. పార్టీలో సేవలందిస్తూ యువ నాయకునిగా అందరినీ కలుపుకుని తిరిగుతూ ఎంపిటిసిగా ఎన్నికయి, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షునిగా బాధ్యతలను నిర్వహిస్తున్న పాశం శ్రీనివాస్ రెడ్డికి నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకుని పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం పట్ల మండల పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొన్నది..ఈ సందర్భంగా ఆయన నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ జోడో యాత్రతో మొత్తం దేశాన్ని ఏకం చేసిన రాహుల్ గాంధీపై అనర్హత వేటు సరైంది కాదని, బిజెపిలో దాదాపు 30 మందికి పైగా నేతలపై కేసులు ఉన్నా కేవలం యువనాయకుడు రాహుల్ గాంధీపైనే అనర్హత వేటు వేయడం రాహుల్ కు పెరుగుతున్న ప్రజాదరణకు భయపడిన బిజెపి చర్యగా భావించవచ్చని ఆయన అన్నారు.కార్యక్రమంలో మామిడి సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ఐతరాజు యాదయ్య, సీనియర్ నాయకులు వడ్డెగోని నర్సింహ్మా, లింగోటం సర్పంచ్ నూకల సర్పంచ్, పట్టణ శాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, వేముల సత్తయ్య, నాగరాజు, లింగాల రాములు, వీరయ్య, ఐతరాజు వెంకన్న, నరేష్, అనిల్, నాగరాజు తదితర నాయకులు పాల్గొనా న్నరు.



# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

*శాలిగౌరారం 06 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఎంపిపి గంట లక్ష్మమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సమావేశానికి ఆయా శాఖల మండల అధికారులు సమయపాలన పాటించడం లేదని పలువురు సభ్యులు పేర్కోంటున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలోని ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండలాభివృద్ధి పాటు పడాలని కోరారు. వేసవికాలంలో అన్ని గ్రామాలకు తాగునీరు సరఫరా అయ్యే విధంగా చూడాలని అధికారులను కోరారు. సభ్యులు అడిగే ప్రతి ప్రశ్నకు ఆయా శాఖల అధికారులు సమాధానం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రేకల లక్ష్మయ్య, మండల తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి, ఏఓ సౌమ్య శృతి, ఏపిఎం జానకి, ఎంపిఓ జంగమ్మ, రావుల విద్యాసాగర్, శరణ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జ్యోతి, భవాని, ప్రాదేశిక సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

*శాలిగౌరారం 06 ప్రభాతవార్త*



రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ అన్నారు. గురువారం శాలిగౌరారంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో కొంతమంది పార్టీ మారినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీకి ఏలాంటి లేదని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని కార్యకర్తలు ఏలాంటి వర్గ విబేధాలు లేకుండా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కందాల సమరంరెడ్డి, అల్లి సైదులు, ఎంపిటిసిలు నక్క శంకరమ్మ, మల్లేష్, నోముల జనార్దన్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తీర్పారి మల్లయ్య, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కృష్ణమూర్తి, మండల అధికార ప్రతినిధి బోడ విజయ్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాకాల సతీష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు పెరుమాండ్ల నరేష్, బిసి సెల్ మండల అధ్యక్షుడు నోముల రవి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూని వెంకటయ్య, గైగుల్ల అవిలయ్య, గోదాల వెంకటరెడ్డి, కదారి అంజయ్య, బోడ దానయ్య, శంకర్, గుత్తా రవిందర్‌రెడ్డి, పడాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి నిర్ణయంతోనే నియామకం

*నార్కట్‌పల్లి,ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



టిపిసిసి తుది నిర్ణయం తర్వాతే పూర్తి స్థాయి నియామకాలు అమలువుతాయని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.ఇదివరకే జారీ చేసిన మార్గదర్శకాలలో పేర్కొన్న విధంగా డిసిసి ప్రెసిడెంట్లు తమ పరిధిలోని నూతన మండల కమిటీల వివరాలను ఆయా ప్రాంతాలలో ఉన్న ముఖ్య నాయకులతో చర్చించిన అనంతరం వారి వివరాలను టిపిసిసికు ఏప్రిల్ 20 లోగా సమర్పించిన అనంతరం వాటిని ఆమోదించేవరకు పాత కమిటీలే అమలులో ఉంటాయని, ఇటీవలి నకిరేకల్ నియోజకవర్గంలో డిసిసి అధ్యక్షులు చేసిన నియామకాలపై పూర్తి విచారణ జరిపి టిపిసిసి తుది నిర్ణయం తీసుకుంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# హరితహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

*నార్కట్‌పల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



నర్సరీలలో వచ్చే సీజన్ హరితహారానికి సరిపోను మొక్కలను పెంచాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.గురువారం ఆయన నార్కట్‌పల్లి మండలంలో ఆకస్మిక పర్యటన చేసి పలు గ్రామాలను సందర్శించి తగు సూచనలను అందజేశారు.ఆయన పర్యటనలో భాగంగా చౌడంపల్లి గ్రామం నందు కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన అనంతరం గ్రామ నర్సరీని తనిఖీ చేశారు.అదే విధంగా బ్రాహ్మణ వెల్లెంల బృహత్ పల్లె ప్రకృతి వనంను సందర్శించి నర్సరీ నిర్వహణను సక్రమంగా చేయాలని సూచించారు.నేమ్ బోర్డులు పెట్టించాలని ఆదేశించారు.ఆయన వెంట ఎమ్మార్వో , ఎంపిడిఓ,ఆర్ఐ,టిఎ , పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్ష

*97 శాతం హాజరు*

పదవతరగతి వార్షిక పరీక్షలను మండల కేంద్రంలో కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం జరిగిన పరీక్షల్లో మండలంలో మొత్తం ఐదు పరీక్షా కేంద్రాలలో 751 మంది విద్యార్థులకు గాను 749 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

*శాలిగౌరారం 06 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జమ్ము రమేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకరావడమే ప్రధాన లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్లే రాములు, ఓబిసి మండల అధ్యక్షుడు తులా వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చ అధ్యక్షులు బోడ రాజు, యువ మోర్చ అధ్యక్షుడు అయితగోని గణేష్, జిల్లా నాయకులు కొప్పుల నరసింహ, తోట యాదయ్య, మాదగోని కిష్టయ్య, శక్తి కేంద్ర ఇన్‌చార్జి తోట వినోద్, చాడ శ్యాంసుందర్ రెడ్డి, గిరగాని యాదగిరి, గుత్త వెంకటరెడ్డి, భూపతి నాగరాజు, పుల్లూరి రాజు, వీర్ల సైదులు, ఎస్.కె.సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు ప్రోగ్రాంను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూర్‌ఎస్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

సర్వేంద్రియా నామ్ నయనం ప్రధానం మన రాష్ట్ర ప్రబుత్వం ప్రతి మానవునికి నేత్రాలు చాలా ముఖ్యమని 40 సంవత్సరాలు దాటిన తర్వాత ప్రతి ఒక్కరికి ఏదో ఒక కంటి ప్రాబ్లం వస్తూ ఉంటుందని కంటి వెలుగు ప్రోగ్రాం ద్వారా చూపు మందగించిన వారికి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర మంతట ఈ ప్రోగ్రాం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో సర్పంచ్ అనసూర్య మల్లారెడ్డి ఎంపీటీసీ నారగాని యల్లమ్మ కన్నయ్యతో కలిసి ప్రారంభించి రెండవ రోజు పూర్తి చేశారు. ఇది ప్రతి ఒక్కరికిక వరంగా భావించి సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రాజ్‌కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సతీష్, ఆర్థో సరిత, ఏఎన్ఎంలు సల్వాది నిర్మల



ఉమామహేశ్వరీ, ఆశా వర్కర్స్ మణెమ్మ, బూబా, శోభ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజు పరీక్ష కేంద్రాలలో మజ్జిగ పంపిణీ




శాలిగౌరారం 06 ప్రభాతవార్త

శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణగౌడ్ దాత సహకారంతో మండలంలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు మూడవ రోజు గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చైర్మెన్ బుడిగె శ్రీనివాసులు, సభ్యులు చిర్రబోయిన శ్రీనివాసులు, నిమ్మల అంజనేయులు, మద్ద వెంకట్‌రెడ్డి, గుండ్ల రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి

పెన్‌పహాడ్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దూపహాడ్ అంగన్వాడీ కేంద్రాన్ని సివిల్ స్ప్లేయ్ జిల్లా అధికారి, మండల ప్రత్యేకాధికారి రాంపతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని అందుకు వంట వండె బియ్యాన్ని శుభ్రంగా కడగాలని, 15 మంది పిల్లలకు గాను 9 మందే హాజరు కావడంతో అందరు హాజరయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమలో పంచాయితీ కార్యదర్శి శిగ విజయ్‌కుమార్, అంగన్వాడీ టీచర్ లీలమ్మ, ఆయా సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు పకడ్బందీగా ఏర్పాట్లు

సూర్యాపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:



భారతరత్న బాబాసాహెచ్ అంబేద్కర్ 125 అడుగుల బారీ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రబుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి గొర్రెల పంపిణీ, అంబేద్కర్ జయంతి వేడుకలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెచ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 125 అడుగుల బారీ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని, దీనిని విజయవంతం చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ యస్. మోహన్‌రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ఆర్డీఓలు వెంకరెడ్డి, రాజేంద్రకుమార్, కిషోర్‌కుమార్, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికులకు గీత కార్మిక సంఘం అండగా ఉంటుంది



నాగారం 06 ప్రభాతవార్త

గీత కార్మికులకు తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రానికి చెందిన బాలగాని నారాయణ, వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఆకుల సుభాష్‌లు ఇటీవల వృత్తిరీత్యా రోజువారీగా తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కాలు జారి పడగా కాళ్లకి గాయాలయ్యాయి. ఆసుపత్రి పాలవడంతో విషయం తెలుసుకొని వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజయ్య, భిక్షం, ఆకుల నాగయ్య, బుర్ర ఎల్లగౌడ్, నర్సింగ్ వెంకన్న, సుదగాని సత్తయ్య, బాలగాని రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

మోతె, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

గురువారం మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రెండు వేల



మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండాల గంగులు, దేవాలయ చైర్మన్ మండల లింగస్వామి, కందిబండ వెంకటేశ్వర్లు, జక్కులు, కట్ట విజయ్‌రెడ్డి, కొరివెల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయలో స్వరక్షా పోషణ పక్షం ఉత్సవాలు

:

పెద్దవూర, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా పెద్దవూర చలకుర్తి క్యాంపు జవహర్ నవోదయ విద్యాలయంలో గురువారం అనుముల ప్రాజెక్టు శిశుసంక్షేమశాఖ అధికారిని గంధం పద్మావతి పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్వరక్షా పోషణ పక్షం ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంగన్‌వాడీ టీచర్లతో ర్యాలీ నిర్వహించారు. సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ చిరుధాన్యాలతో చిన్నారులకు సంపూర్ణ పోషక విలువలు లభ్యమవుతాయని వాటిని తినడం వల్ల ఆరోగ్యవంతులుగా తయారవుతారని అన్నారు. రాగిజావ, కొర్రలలో ఐరన్‌శాతం ఎక్వుగా ఉంటుందని వీటిని ప్రతిరోజు తీసుకోవాలని ఆమె పిల్లలకు వివరించారు. అనంతరం తిరుమల నాథ యోగ కేంద్రానికి చెందిన గురువు సతీష్ విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించి జ్ఞాపకశక్తి ఎలా ఉంచుకోవాలి అనే విషయాలను వివరించారు. స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, సూపర్‌వైజర్ గౌసియాబేగం, అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, రమణ, పద మ్మ, అంజమ్మ, శారద, యాదమ్మ, వరమ్మ, బుచ్చమ్మ, నీల, వరమ మ్మ, మంగమ్మ, సుధ, పార్వతి, అనసూర్య, లక్ష్మి, వాణి, సరోజ, నవోదయ ఉపాధ్యాయులు శర్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో హనుమాన్ శోభాయాత్ర

ఆలేరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

ఆలేరు పట్టణ కేంద్రంలో విహెచ్‌పీ బజరంగ్దల్ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి శోభయాత్రను పురస్కరించుకొని గురువారం రోజున ఆలేరు పోచ్చమ్మ గుడి నుండి కనకదుర్గ మాత దేవాలయం వరకు బారీ ర్యాలీ చేపట్టారు. ర్యాలీకి ముఖ్యఅతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ నాయకులు బోట్ల సంపత్‌లు హాజరయ్యారు. వివిధ గ్రామాల నుండి యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బింగి భాను, చంద్రగిరి వెంకటేష్, కంతుల శంకర్, మర్ల సాయి తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్ష సెంటర్లను తనిఖీ చేసిన డిఈఓ

పెన్‌పహాడ్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జెడ్‌పీటీహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాల పరీక్షా కేంద్రాలను గురువారం జిల్లా విద్యాశాఖక అధికారి కె. అశోక్ తనికీ చేశారు. పరీక్ష సెంటర్లలోని అన్ని గదులను క్షణ్ణంగా పరిశీలించారు. పరీక్ష జరుగుతున్న తీరును పరీక్షా కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట జిల్లా పరీక్షల విభాగం అధికారి శ్రీ అనుముల పూరి శ్రీనయ్య ఉన్నారు. అంతకుముందు ఈ రెండు సెంటర్లను మండల తసీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంఈఓ రవి, రెండు పరీక్ష సెంటర్లను పరిశీలించారు. ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించినారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి: సీపీఎం

పెన్‌పహాడ్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:



రైతుల ధాన్యం కొనుగోలు కోసం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. మండలంలో వివిధ గ్రామాల్లో పది రోజుల నుండి వరి కోతలు ప్రారంబం కావడం జరిగిందని నేటికీ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఒకపక్క ఉరుములు మెరుపులతో వడగండ్ల వానలు వచ్చే ప్రమాదం ఉందని కనుక తక్షణమే ప్రభుత్వ స్పందించి వెంటనే గ్రామ గ్రామాన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు గిట్టుబాటు ధర అందించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే ఐకేపీ కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

పెద్దవూర, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గురువారం భారతీయ జనతాపార్టీ మండలాధ్యక్షుడు ఏరుకొండ నరసింహ ఆధ్వర్యంలో బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నాగార్జునసాగర్ అసెంబ్లీ కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించి మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిజెపి పార్టీ మహానాయకులు ఆత్మ బలిదానాలతో వెలసిన పార్టీ ఇద్దరు వ్యక్తులతో మొదలుకుని నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వాలు నమోదైన పార్టీగా వెలసిందని తెలిపారు. తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ రాక్షస పాలన, అవినీతి పాలన, దొర పాలన, ప్రతిపక్షాల గొంతు నొక్కిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్టు చేసినందుకు బిఆర్ఎస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు సుంకిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా నాయకులు కమ్మంపాటి కృష్ణ, గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పాల్తి శంకర్‌నాయక్, కత్తి శంకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదరి ్శ చిట్టిమల్ల సురేష్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు



చెన్నం గంగ, మండల మహిళా మోర ్చ ప్రధాన కార్యదర్శి ఏరుకొండ పద్మ, మహిళా మోర్చా కార్యదర్శి స్వాతి, గిరిజన మోర్చా ఉపాధ్యాక్షుడు రమావత్ శ్రీనునాయక్, సుమన్‌నాయక్, బుక్క వీరేశం, జిల్లా వెంకటయ్య, బొడ్డు బద్రి సైదులుగౌడ్, ఏరుకొండ లోకేష్‌కుమార్, మోతిలాల్‌నాయక్, హరిలాల్‌నాయక్, యువకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్మంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజారులో మండు వేసవిలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు కన్మంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కన్మంతరెడ్డి శ్రీదేవిరమేష్‌రెడ్డి చలివేద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం ప్రారంభోత్సవం ముఖ్య అతిథిగా కొరిగింజ రామచంద్రయ్య మా వనవాసి కల్యాణ్‌ప్రముఖ్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం వారి చేతుల మీదుగా జరిగింది. కార్యక్రమంలో గార్లపాటి వెంకటయ్య, ఉమ్మడి జిల్లా సంఘచాలక్, ఇటిక్యాల కృష్ణయ్య, నల్లగొండ జిల్లా సంఘచాలాక్‌నవీన్‌రెడ్డి, దాసరి ఈశ్వర్, దాసోజు యాదగిరిచారి పాల్గొన్నారు. ఈసందర్భంగా కొరిగింజ రామచంద్రయ్య మాట్లాడుతూ కన్మంత ఫౌండేషన్ వారు వేసవిలో ప్రజల దాహం తీర్చుట కొరకు చలివేంద్రం ఏర్పాటు చేయడం చక్కని కార్యక్రమమని ఇటువంటి కార్యక్రమాల్లో కన్మంతరెడ్డి శ్రీదేవి సఫలీకృతులవ్వాలని కోరుకుంటున్నానన్నారు. శ్రీదేవి మాట్లాడుతూ ఈసారి విపరీతమైన వాతావరణ ప్రతికూలతల వల్ల ఎండలు ఎక్కువగా ఉండబోతున్నాయని, దానిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేసామని, గతసంవత్సరం



కూడా చలివేంద్రం ఏర్పాటు చేసామని తెలిపారు. ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలుచాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. మరికొన్ని చలివేంద్రాలు త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# మహిళా జర్నలిస్టుల ఆరోగ్య పరీక్షల నిర్వహణ

ప్రభాతవార్త ప్రతినిధి,

నల్లగొండ: ఉమ్మడి నల్లగొండ జిల్లా, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో పని చేస్తున్న అక్రెడిటేషన్ కలిగిన మీడియా సంస్థలో గుర్తింపు కార్డు ఉన్న మహిళా జర్నలిస్టులకు గురువారం (ఏప్రిల్6) నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌లో మహిళా జర్నలిస్టులకు ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన ఆరోగ్య పరీక్షల శిబిరంను నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళా జర్నలిస్టులకు నిర్వహిస్తున్న కార్యక్రమంను సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం కింద మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహించి, రక్త పరీక్ష (సి.బి.పి) బ్లడ్ షూగర్, డయాబెటిక్ పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, కాల్షియం, మూత్ర పరీక్షలు, క్రియాటిన్, ఎల్ఎఫ్‌టి, ఆర్ఎఫ్‌టి, ఈసిజి, ఎక్స్ రే, అల్ట్రాసోనోగ్రఫి, మామోగ్రామ్, పాప్‌స్మెర్ వంటి రోగనిర్ధారణ పరీక్షలతో పాటు స్క్రీనింగ్‌పరీక్షలు, మెడికల్ ఆఫీసర్ ఎగ్జామినేషన్, ఐ స్క్రీనింగ్,



గైనకాలజీ పరీక్షలు మహిళలకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యం.సైదిరెడి, జిల్లా సూపరింటెండెంట్ లచ్చునాయక్, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్, డిప్యూటి డి.యం.హెచ్.ఓ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

నకిరేకల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ నకిరేకల్ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీను గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి పోతేపాక సాంబయ్య పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచుకోవడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బిజెపి పార్టీ మహానాయకుల ఆత్మ బలిదానాలతో వెలసిన పార్టీ ఇద్దరు వ్యక్తులతో మొదలుకొని నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వాలు నమోదైన పార్టీగా వెలిసింది. బిజెపి కార్యకర్త సిద్దాంతంతో ఒక్కొక్క సైనికుడై పోరాడుతున్నారని తెలిపారు. అదే విధంగా తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ రాక్షస పాలన అవినీతి పాలన దొర పాలన ప్రతిపక్షాల గొంతు నొక్కిస్తూ



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అరెస్టు చేసినందుకు బిఆర్ఎస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు ప్రజలు కూడా బిఆర్ఎస్ పార్టీని కూకటి వేళ్ళతో పీకి పడేస్తారని దిశగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డాకయ్య, తాడికొండ రామ్మూర్తి, మైల శ్రీనివాస్, అప్పం అంజయ్య, నారగోని వెంకటేశ్వర్లు, పెండెం చంద్రమోహన్, చినేని జానీ, జాల వెంకన్న, బ్రహ్మయ్య, సోమయ్య, రాపోలు శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కరపత్రం విడుదల

గుర్రంపోడ్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :



హాలియా పట్టణంలో ఏప్రిల్ 11న జరిగే మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి సభను విజయవంతం చేయాలని బిసి యువజన సంఘం నియోజకవర్గ కార్యదర్శి నకినబోయిన సతీష్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు పామనగండ్ల లాలూ గౌడ్ పిలుపునిచ్చారు. గుర్రంపోడ్ మండల కేంద్రంలో బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక మార్పుకోసం, రుగ్మతల కోసం మహాత్మా పూలే దంపతుల కృషి మరువలేనిదని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి బైరు మధు, నారోజు వెంకటాచారి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉట్లపల్లిలో కంటి వెలుగు కార్యక్రమం

గుర్రంపోడ్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :



మండల పరిధిలో గల ఉట్లపల్లిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం కంటి వెలుగు కార్యక్రమం టీం2 ఆధ్వర్యంలో నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించే 22 మందికి అద్దాలు, 14 మందికి ఆర్డర్, 9 మందికి ఆపరేషన్ సజెస్ట్ చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. అశోక్, ఆప్తమిటిస్ట్ వి.గణేష్, క్యాంపు కోఆర్డినేటర్లు గుడిపల్లి జగదీష్, ఎండి ఖదీర్, డిఈలు అలేఖ్య, దివ్య, ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్లు మరియు గ్రామ పెద్దలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరి కోత యంత్రం కింద పడి వ్యక్తి మృతి

కనగల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



వరి కోత యంత్రం కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జంగమయ్యగూడెంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ నగేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నూనె సోమయ్య(70) తన వరి పొలాన్ని కోసేందుకు గాను బుధవారం వరి కోత యంత్రాన్ని తీసుకువచ్చి పొలం కోపిస్తున్న క్రమంలో వరి కోత మిషన్ డ్రైవర్ నల్లబోతు రాములు అతివేగంగా వాహనాన్ని వెనక్కి నడపడంతో పొలంలో వరాల చివర్ల వెంట ఉన్న వరి కోస్తున్న సోమయ్య వేగంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సోమయ్య కుమారుడు నూనె సైదులు తన తండ్రిని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమయ్య చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. చండూరు సీఐ అశోక్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుని కుమారుడు సైదులు ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు.

# అధికారపక్షం ఆడుతున్న మైండ్ గేమ్‌కు ఇది నిదర్శనం

తిప్పర్తి, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త :
టిపిసిసి స్టార్ క్యాంపెయినర్, భువనగిరి లోక్‌సభ సభ్యుడు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పార్టీ మారుతున్నారు అంటూ పదే పదే మీడియాలో ఊహగాణాలు మరియు దుష్ప్రచారం చేయడం దురదృష్టకరం. అధికార పక్షం ఆడుతున్న మైండ్ గేమ్‌కు ఇది నిదర్శనం కాంగ్రెస్ పార్టీ శ్రేణులను గందరగోళానికి గురి చేయడంలో ఇది ఒక వ్యతిరేకిస్తున్నాయి. నిత్యం జరిగే రాజకీయ కార్యకలాపాలలో ఏదో ఒక చిన్న సంఘటనను చిలువలు పలువలుగా చేసి దుష్ప్రచారానికి పాల్పడడం రాజకీయాలలో హేయమైన చర్య ఈ మధ్యన వెంకట్‌రెడ్డితో చిన్న విభేదాలు తల ఎత్తిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ సైతం ఈ విషయాన్ని ఖండించారు. నాలుగు పర్యాయాలు శాసనసభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా ప్రస్తుతం పార్లమెంట్ సభ్యునిగా మరియు టిపిసిసి స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరిస్తున్న నాయకుని పట్ల మీడియాలో ఊహాగన కథనాలు ప్రచారం చేయడం అనైతిక చర్య. ఇటీవల రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వ అనర్హత విషయంలో పార్లమెంట్ సభ్యులతో కలిసి ఢిల్లీలో నిరసన కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిరసన దీక్షలో సైతం పాల్గొన్న విషయాన్ని గమనించాలని గుర్తు చేస్తున్నాము. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినప్పటికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసి, రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి చుక్కలు చూపించడం ఖాయం. ప్రత్యేర్థులు కంటున్న కలలు అన్ని కలగానే మిగిలిపోతాయని గ్రహించాలి.



# ప్రతి ఒక్కరూ హనుమాన్ అనుగ్రహం పొందాలి

## .ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట,6ఏప్రిల్, ప్రభాతవార్త:
"ప్రతి ఒక్కరూ హనుమాన్ అనుగ్రహం పొందాలి అని దేవరకొండ శాసన సభ్యులు ,బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం చందంపేట మండలం వెల్మగూడెం, కాట్రవత్ తండా గ్రామాలలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపి ఏర్పుల గోవింద్‌యాదవ్, బిఆర్ఎస్ మండలఉపాధ్యక్షులు యసాని రాజవర్ధన్‌రెడ్డి, రమావత్ మోహన్ కృష్ణ,గోసుల అనంతగిరి, నగిళ్ల మహేష్,జక్కుల మున్నయ్య, బొల్లు రామకృష్ణ, కేతావత్ నెహ్రూ నాయక్, ,వంకూనవత్ బిక్కు, రమావత్ రవి, దేవా, హరిలాల్,బొడ్డుపల్లి కృష్ణ, తౌఫిక్ ఖాద్రి, రమేష్, శోభన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చదువరులకు మధ్యాహ్నభోజనం

## గ్రంథాలయ పేరును నిలబెట్టాలి - కంచర్ల

నల్లగొండ,ఏప్రిల్ 6 ప్రభాతవార్త
వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ సెంటర్లకు వెళ్ళలేక దూర ప్రాంతాలనుండి వచ్చి ఇక్కడే గ్రంథాలయాలపై ఆధారపడి గంటలకొద్దీ చదువుకుంటున్న విద్యార్థులకోసం ప్రభుత్వ సహకారంతో మధ్యాహ్న భోజనం అందిచడం ఎంతో సంతోషించదగ్గ విషయమని నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రేగట్టె మల్లికార్జున్ రెడ్డిలు అన్నారు. గురువారం జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు, పోటీదారులకు భక్షజన వసతి కల్పించడానికి గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రేగట్టె మల్లికార్జున్ రెడ్డి కృషిని ఆయన అభినందించారు. అందరూ బాగా చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించి గ్రంథాలయం పేరును నిలబెట్టాలని ఆయన కోరారు. అన్నపరబ్రహ్మ స్వరూపమని దానిని ప్రతి ఒక్కరు ఏమాత్రం భోజనాన్ని వృధా చేయకుండా తిని మంచిగా చదువుకుని గ్రంథాలయ కీర్తిని ఇనుమడింపచేయాలని రేగట్టె కోరారు. తాను చేస్తున్న కృషికి ఎమ్మెల్యే సహకారం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం సిబ్బంది కూడా అదనపు సమయాన్ని వెచ్చిస్తున్నారని, గ్రంథాలయాన్ని మరింత ఆధునీకరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి బాణోతు బాలమ్మ, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జైలర్ జనార్ధన్ రెడ్డి, అన్స్‌పెక్టర్ నరేశ్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ బోనగిరి దేవేందర్ , కౌన్సిలర్ పూజితశ్రీ, ఉద్యోగ సంఘం నాయకులు వేణుగోపాల్ చార్యులు, సిబ్బంది నర్సింహ్మ రెడ్డి, శ్రవణ్ కుమార్, రాజేశ్, కట్ట నాగయ్య, నిర్మలా దేవి, శ్రీనివాస్, మల్లేశ్, శారద, శోభ, సాయి రెడ్డి పాఠకులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



అందత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. కంటివెలుగు 2వ విడత కార్యక్రమంలో భాగంగా మండలంలోని బొర్రాయిపాలెంలో గురువారం ఎంపిపి అనుముల పాండమ్మ, మండల వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, వైద్యులు ముబాసిరాజోద్దీన్, సిహెచ్ఓ తావునాయక్, ఉపసర్పంచ్ ఎర్రబోయిన లింగయ్య, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రాయనబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, పంచాయతీ కార్యదర్శి పట్టెం బిక్షపతి, డిఎల్ఓ నాగయ్య, డిఇఓ కోటేశ్వర్‌రావు, మేఘన పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి అవిర్భావ దినోత్సవం

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మిర్యాలగూడ పట్టణశాఖ అధ్యర్యంలో పార్టీ కార్యాలయంలో జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ జాతీయ భావంతో ఒక్కటే అని, 18కోట్ల సభ్యత్వాలతో 18 రాష్ట్రాల్లో ప్రభుత్వం నడుస్తుందని, కేవలం జాతీయవాదం ఒక్కటే అందరిని వసుదైక కుటుంబ దిశగా పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, దొండపాటి వెంకట్‌రెడ్డి , చిలుకూరి శ్యామ్, బంటు గిరి, పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, హన్మంతరెడ్డి , రాజిరెడ్డి , కొండేటి సరితశేఖర్, రవికుమార్, అంతయ్య, ఏడ్ల రమేష్, రామచంద్రారెడ్డి , పులి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత కొలతల ప్రకారం పనులు చేయాలి..గరిష్ట వేతనం పొందాలి

## -మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



గరిష్ట వేతనం పొందాలని, ఉపాధి హామీపథకంలో పనిచేసే కూలీలు సమయపాలన పాటించి,సకాలంలో పని ప్రదేశానికి చేరుకొని , నిర్దేశిత కొలతల ప్రకారం పనిచేసి గరిష్ట వేతనం పొందాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో అమె మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో ప్రస్తుత అర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకంలో చేపట్టేందుకు కొత్త పనులను గుర్తించి, కమ్యూనిటిషిప్ పాంపాండ్ సైటును గుర్తించి అంచనాలు రూపొందించాలన్నారు. ప్రతి గ్రామపంచామయతీలో 150మంది తగ్గకుండా కూలీలు పనిచేయాలని, మొక్కలను ఎంపిక చేసుకొని, నాణ్యమైన విత్తనాలతో నూరుశాతం మొలకెత్తేలా చూడాలన్నారు. వర్మీకంపోస్టు షెడ్లను మనుగడలోకి తీసుకొచ్చి వారంలో సేంద్రియ ఎరువు తయారయ్యేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి , ఇంచార్జ్ ఎపిఓ కళావతి, టిఎలు పురుషోత్తం, అండాలు, రేణుక, పంచాయతీ కార్యదర్శులు మాధవరెడ్డి , రామయ్య, రవీందర్‌రెడ్డి , చందర్‌నాయక్, జానకిరాములు, గిరిప్రసాద్, విజయ్‌కుమార్, అనితతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి అవిర్భావ దినోత్సవ వేడుకలు

త్రిపురారం, ఏప్రిల్ 6
ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం మండలకేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు నరసింగ్ యాదగిరిగౌడ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి నర్సింహ, మండల ప్రధానకార్యదర్శి మేదరి సైదులు, మేకల రామకృష్ణ, గండికోట గోపి, దామెర సంతోష్,రాంబాబు, నేనావత్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# వర్థంతి సభను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త
ఎంసిపిఐయూ పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి మహ్మద్ గౌస్ 2వ వర్ధంతి సూచిపోష్టర్ ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ అర్థిక సామాజిక రాజకీయ న్యాయం కోరుతూ ఎంసిపిఐయూ పార్టీ నిర్మాణం చేసిన అమరుడు గౌస్ అని కొనియాడారు. 2021 ఏప్రిల్ 19న అనారోగ్యంతో మరణించిన గౌస్ ద్వితీయ వర్ధంతి సభ వరంగల్ జిల్లా కొత్తూర్ గ్రామంలో ఈనెల 19న ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సభకు జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్‌ఓంకార్, అర్‌ఎంపిఐ జాతీయ కార్యదర్శి మంగత్‌రాంపాసాల్లా, పొలిట్‌బ్యూరో సభ్యులు రాజాదాస్, కిరణ్‌జిత్‌సింగ్, సేకొన్, ఉపేందర్‌రెడ్డి , రవి, నాగభూషణం తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

# మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించాలి: పిడి కాళిందని

తిపురారం, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు దోహదపడే వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు కాళిందని అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో స్వచ్ఛభారత్ మిషన్(గ్రామీణ్) శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గతంలో స్వచ్ఛభారత్ మిషన్ కింద నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లలో రెండు సోపిట్లు ఉండేలా చూడాలన్నారు. మరుగుదొడ్ల వినియోగం వల్ల కలిగే లాభా నష్టాలను ఆమె వివరించారు. అనంతరం జిల్లా స్వచ్ఛభారత్‌మిషన్ సమన్వయకర్త శంకర్‌బాబు మాట్లాడుతూ ఈనెల 6 నుండి 10 వరకు నిర్వహించే ఓడిఎఫ్, ఎడిఎఫ్‌ప్లస్, ఒడిఎఫ్‌సుస్థిర, గణ, వ్యర్థపదార్థాల నివారణ, ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణా రీసోర్స్‌పర్సన్స్ నరసింహ్మాచారి, మోహినోద్దీన్‌లు మాట్లాడుతూ గ్రామ పారిశుద్ధ్య ప్రణాళిక తయారీపై అవగాహన కల్పించడంతో పాటు



గ్రామపంచాయతీల్లో తడి,పొడి చెత్త సేకరణను పంచాయతీలు పారదర్శకంగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో వర్మీకంపోస్టు షెడ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అలివేలుమంగమ్మ, ఎంపిఓ దూపాటి బిక్షంరాజు, ఎపిఒ సూరానాయక్, ఎపిఎం అశోక్, ఇసి కిరణ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మంగమ్మ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ, వైద్య ఆరోగ్య సిబ్బంది, వివఒలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలో భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. అవినీతి అంతమే బీజేపీ పంతం అని, అదేవిధంగా చిట్టచివరి వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తూ భారతదేశాన్ని అగ్ర దేశంగా చేయడానికి ఎంతో కష్టపడుతూ అనేక దేశాలకు కరోనా బారి నుండి రక్షించుకోవడానికి మన దేవం యొక్క కరోనా వ్యాక్సిన్‌లను ఎగుమతి చేసి వారి ప్రాణాలను కూడా కాపాడిన గొప్ప నాయకులు ప్రధానమంత్రి అని, ఆయన ఆశయాలను ప్రభుత్వ పథకాలను గడపగడపు తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధుడై పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ రాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యాయులు అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ బిల్లకుదురు



బాలయ్య, దాచేపల్లి శ్రీనివాస్, పాల చైర్మన్ గాండ్ల నరసింగరావు, లక్ష్మణ్, దిద్ది సత్యనారాయణ, శేఖర్, దిడ్డి నరసింహులు, శంకర్, విజయ్, ఉపేందర్, జలంధర్, రేగొండ మాధవ్, చింతల కృష్ణయ్య, శ్రీహరి, బీరయ్య, చిన్న పుల్లయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులు

రాజాపేట ప్రభాతవార్త:

పాఠశాల స్థాయిలో కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు మరణించగా మిగిలిన మిత్రులు కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించి, మనోధైర్యాన్ని కల్పించారు. బుధవారం రాజాపేటలోని నమిల విజయ్‌కుమార్ కుటుంబాన్ని యాదగిరిగుట్టకు చెందిన 1990–91 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు పరామర్శించారు. యాదగిరిగుట్టలో చదువుకున్న నమిల విజయ్‌కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురై స్వగ్రామం రాజాపేటలో మరణించగా యాదగిరిగుట్టకి తోటి 10వ తరగతి విద్యార్థులు రూ.41వేలను పోగు చేశారు. ఆ నగదును రాజాపేటలో విజయ్‌కుమార్ కుటుంబానికి అందజేశారు. కుటుంబానికి మానసికంగా ధైర్యాన్ని అందించారు. తోటి మిత్రుడు ఆకస్మిక మరణంతో తాము కూడా ఎంతో చింతిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విజయ్ కుమార్ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. తోటి స్నేహితుడు విజయ్‌కుమార్ కుటుంబానికి వీలైన సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ అందించనున్నట్లు ఎస్ఎస్సీ తోటి మిత్రులు హామీ ఇచ్చారు. తన



స్నేహితుని మృతి పట్ల సంతాపం తెలిపి సహాయం అందించిన మిత్రులను రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ ఇతర సభ్యులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంగోల గడ్డమీది మాధవులు గౌడ్, ఎస్.భాస్కర్‌రెడ్డి, జె.లక్ష్మారెడ్డి, బి.పోశెట్టి, జి.నరసింహ, సంతోష్‌కుమార్, డి.వెంకటేష్, ఎం.వేణు శివరాం, కే.కిషన్, ఎం.నరసింహ, శివకుమార్, రాము, గీతా కుమారి, ఈకే గీత, రుక్మిణి, యూనీస్, వేణు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఐఆర్‌సీఎస్ రాష్ట్ర చైర్మన్‌కు కలిసిన జిల్లా కార్యవర్గం

మోత్కూరు, (ప్రభాతవార్త:

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) రాష్ట్ర చైర్మన్‌ను కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా పాలకవర్గం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా ఐఏఎస్, రాష్ట్ర సీఈఓ కే.మదన్‌మోహన్‌రావు, ఏఓ కోటిరెడ్డిలను గురువారం ఆ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా అజయ్ మిశ్ర మాట్లాడుతూ.. జిల్లాలో సేవా కార్యక్రమాలను విస్తరించాలని, అలాగే రెడ్‌క్రాస్ సభ్యత్వాన్ని పెంపొందించాలని, జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని పెంచి, మండల కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన కమిటీ ప్రతినిధులకు సీఈఓ మధురమోహన్రావు, ఏవో కోటిరెడిన రెడ్ క్రాస్



కార్యక్రమాల నిర్వహణ, రెడ్ క్రాస్ యొక్క కార్యక్రమాలు, లక్ష్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, రాష్ట్ర ఎంసీ మెంబర్ రావుల మహేందర్‌రెడ్డి, జిల్లా ఎంసీ మెంబర్లు జంపాల అంజయ్య, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎన్.చారి, ఎండి.ఖలీల్, గునుగంటి బిక్షం, పెసరు శంకర్‌రెడ్డి, హమీద్ పాషా, యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు బిను మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కఠినంగా శిక్షించాలి

గుండాల ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీ వ్యవహారంలో భాగస్వామ్యం వహించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని కఠినంగా శిక్షించాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. గురువారం గుండాలలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో కష్టపడి, కుటుంబాలకు దూరంగా ఉండి, ఉన్నత ఉద్యోగాలు చేయాలని అనేక మంది నిరుద్యోగులు శిక్షణ కేంద్రాలకు వెళ్లి ప్రభుత్వ ఉద్యోగం కోసం శిక్షణ తీసుకుని ఉద్యోగం కోసం పరీక్ష రాసిన తర్వాత పేపర్ లీకేజీ వ్యవహారం బయటికి రావడం దీని వెనక బీజేపీ హస్తం ఉండడం, లీకేజీని స్వయంగా నడిపించడం నిరుద్యోగులను మోసం చేసినట్లే అని వారు అన్నారు. అదేవిధంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ 10వ తరగతి పేపర్ లీక్ చేయడం దీని వెనుకాల కూడా బీజేపీ హస్తం ఉండటం దారుణం అని, ఇది బీజేపీ చేసిన కుట్ర అని, దీనికి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సూత్రధారిగా ఉండటం, బీజేపీ కావాలనే నిరుద్యోగుల, విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుతుంది అని వారు అన్నారు. వెంటనే పేపర్ లీకేజీకి పాల్పడిన బండి సంజయ్‌ని, దానిలో పాల్గొన్న వారిని కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు.

## రేణిగుంటలో బీజేపీ జెండా ఆవిష్కరణ

రాజాపేట ప్రభాతవార్త:



రేణిగుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బూత్ అధ్యక్షులు బండి సిద్దులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్‌రెడ్డి, ఆడెపు బాలకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ బూరుగు నర్సిరెడ్డి, సిలువేరు ఆంజనేయులు, బూరుగురాం రెడ్డి, దయ్యాల ఆంజనేయులు, నర్సింహులు, ఉపేందర్, సత్తయ్య, ప్రవీణ్, భాను కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొందుగులలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:



కంటి వెలుగు కార్యక్రమం రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ బల్లబ్రహ్మం, సెక్రెటరీ జమీల్, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యామిని, మెడికల్ ఆఫీసర్ భరత్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ మంజులత, ఏనం అలేఖ్య, ఏనం దయమని, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రజా పార్టీ మరింత బలోపేతానికి ప్రత్యేక నిర్ణయాలు

రాజాపేట ప్రభాతవార్త:



ప్రజా పార్టీ రాష్ట్రంలో మరింత బలోపేతానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగు నిర్ణయాలు తీసుకొనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ తెలిపారు. గురువారం రాజాపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13వ తేదీన హైదరాబాదులోని బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం రెండు గంటలకు ప్రజా పార్టీ రాష్ట్ర స్థాయి ముఖ్యుల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ హాజరవుతారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ముఖ్యులు తప్పక హాజరుకావాలని టీపీ మండల వర్ధంతి, ప్రజా పార్టీ కరపత్రం ఆవిష్కరణ, రాష్ట్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చ జరుగుతుందని పెంట రమేష్ తెలిపారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారం లోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి అన్నారు. బిజెపి 43వ ఆవిర్భావ దినో త్సవ వేడుకల సందర్భంగా గురువారం నారాయణ పురంలో ఆయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో సముచిత ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. పార్టీ కోసం జీవితాలను త్యాగం చేసిన ఎంతో మంది కార్యకర్తలు ఉన్నారని, వారికి వెన్నంటి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, సూరపల్లి శివాజీ, వంగూరి రఘు, దేవేందర్, భాస్కర నర్సింహా, వెంకటాచారి, ఆత్మూరి రాములు, లింగసా ్వమి, కోన్‌రెడ్డి నర్సింహా, భిక్షపతి నాయక్, శ్రీను, ఉప్పరగోని సంజీవ, భిక్షపతి, గిరి, జగన్, సోమ్లా నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులున్నారు.

## మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

నడిగూడెం, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లింలకు గురువారం స్థానికంగా ఉపాధ్యాయుడు మౌలానా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు ఐక్యతకు ప్రతీక అన్నారు. పండుగలకు ప్రభుత్వం ప్రాధాన ్యత కల్పిస్తుందన్నారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ మేరకు వారి అభివృద్ధికి పలు పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సలీం షరీఫ్, దేవబత్తిని వెంకట నర్సయ్య, యూసుఫ్‌మియా, మహ్మద్ అఫ్జల్, ఉపసర్పంచ్ నసీమా, జలీల్, బొల్లం శ్రీనివాస్, మధుబాబు, పలువురు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

కోదాడ టౌన్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)

ఈ నెల 16న కోదాడ పట్టణంలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు బొర్రా వంశీ నాని అన్నారు. గురువారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పాషా, పట్టణ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల ఉపేందర్‌తో కలిసి విద్యార్థి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఎన్నికలకు చాలా తక్కువ సమయం ఉన్నందున ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి అఖిల్, ఆసిఫ్, గంటల నాగరాజు, వంశీ, ప్రియాంకరెడ్డి, తరుణ్‌రెడ్డి, సతీష్, కార్తీక్, సాయి, శివ, వేణు, త్రినాథ్, వెంకటేష్, మనోహర్, ఆసిఫ్, అక్బర్, నరేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర

నాంపల్లి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)

హిందూ వాహిని నాంపల్లి ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయోత్స వ ర్యాలీని గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంగడి బజారు శ్రీ రాధారుక్మిణి వేణుగోపాలస్వామి గుడి దగ్గరి నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా బస్టాండ్, సుభాష్‌నగర్‌లోని ఆంజనేయస్వామి గుడి వరకు శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హనుమంతుడు లంకను దహనం చేసి విజయం సాధించి వచ్చిన రోజు ఈ రోజన్నారు. ర్యాలీతో ఊరేగింపుగా నినాదాలు చేస్తూ ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆంజనేయస్వామి భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

వేములపల్లి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



మండల వ్యాప్తంగా 50శాతానికి పైగా వరికోతలు పూర్తికావడంతో రైతులు మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఐకెపి, పిఏసిఎస్ కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకొచ్చి ఆరబెట్టడం జరిగిందని ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులు ధాన్యం కొను గోలు చేయాలని కాంగ్రెస్ నాయకురాలు పేరపాక మౌనిక, యువనాయకులు గుంట నర్సయ్యలు అన్నారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మీ దేవిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులతో కలిసి ఐకెపి కేంద్రాలవద్ద ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని తక్కువైనా సరే మిల్లర్ల వద్దకు ధాన్యం తీసుకెళ్తే తేమ పేరుతో దోచుకుంటున్నారు. వరికోతలు మొదలై 20 రోజులు అవుతున్న ా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో అడ్డికి పావుసేరుకు అమ్ముకోవాల్సి వస్తుందని కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో మిల్లర్లు అందినకాడికి దోచుకుంటున్నారు. ఇదే అదునుగా భావించిన మిల్లర్లు రైతుల వద్ద తేమ పేరుతో బస్తాకు రెండు నుంచి నాలుగు కిలోల వరకు కట్ చేస్తున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతులకు భారీ నష్టం వాట ిల్లుతుందని ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్టు ్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధి కారులు ప్రత్యేక చొరవ చూపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి ప్రజాసమస్యలను పరిష్కరించాలి

వేములపల్లి ఎంపిపి పుట్టల సునీతకృపయ్య

రైటప్: (వేములపల్లి 1, 2)

వేములపల్లి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)







అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వేములపల్లి ఎంపిపి పుట్టల సునీత కృపయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. మండల పరిధిలో వివిధ ప్రభుత్వ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**శెట్టిపాలెంలో ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలి...**

మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న శెట్టిపాలెం గ్రామపంచాయితీ సర్పంచ్ మజ్జిగపు పద్మసుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న విద్యుత్ లోవోల్టేజీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పరిష్కారానికి రెండు 25కెవి ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, మజ్జిగపు శంకర్‌రెడ్డి ఇంటి నుండి రైతు వేదిక వరకు స్తంభాలు ఏర్పాటు చేసి అవసరమైన తీగలు అందించి ఎస్‌సి కాలనీలకు స్తంభాలు వైర్లు మంజూరు చేయాలని విద్యుత్ అధికారికి రాతపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి, ఎంపిడిఓ అజ్మీరా దేవికతో పాటు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల స్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా పెండ్లిపాకల గ్రామం బూత్‌నంబర్ 135లో మండల అధ్యక్షులు బొడిగె సాంబశివగౌడ్ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంత్యోదయ స్ఫూర్తితో దేశంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు భారతదేశంలోనే కాక ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీగా అవతరించిందన్నారు. నాడు పార్లమెంటులో రెండు స్థానాలతో మొదలైన పార్టీ నేడు దేశంలోని అత్యధిక ఎంపి స్థానాలను కలిగిన పార్టీగా భారతదేశంలో సుమారు 18రాష్ట్రాల్లో పరిపాలన చేపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి పేర్ల జితేందర్, ఉపాధ్యక్షులు పాక నగేష్, కార్యదర్శి చిలువేరు శ్రీధర్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తమ్మడబోయిన తారయ్య, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు నెల్లికంటి గోపి, ఓబిసి మండల ప్రధాన కార్యదర్శి గుద్దేటి యాదగిరి, మాజీ బూత్ అధ్యక్షులు బచ్చనబోయిన అనిల్, కోకోల కృష్ణ, పిల్లి మధు, చింటూ, ఆవుల అనిల్, పేర్ల ఆంజనేయులు, వస్కుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలపై ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు వినతి

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మున్సిపాల్టీలో గల ప్రభుత్వ భూముల గురించి బహుజన్ సమాజ్‌పార్టీ ్ట రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్. ప్రవీ ణ్‌కుమార్‌కు నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. నేరేడుచర్లలో నిరుపేదల సంఘం ఆధ్వర ్యం లో ఇండ్ల స్థలాల గురించి చేపట్టిన పోరాటాల వివరాలను ఆయనకు వివరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ని రుపేదల సంఘం నాయకులు వాసా పల్లయ్య, హుస్సేన్, వాసా కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై విద్యార్థులకు అవగాహన

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త)

చెన్నారం సమీపంలో ఎస్‌టి గురుకుల పాఠశాల విద్యార్థులకు గురువారం మెడికల్ ఆఫీసర్ డా.రసూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ అబ్బనబోయిన వరలక్ష్మీ మాట్లాడుతూ క్యారెట్ బీట్‌రూట్ గుడ్లు, లివర్, ఆకుకూరలు వాటిని ఆహారంగా తీసుకున్నట్లయితే శరీరంలో అధికంగా రక్తం ఏర్పడుతుందని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ ఇంద్రావతి ఎఎన్ఎం వైష్ణవి, వైద్యసిబ్బంది, ఫార్మసిస్ట్ రమావత్ యాదగిరి, స్టాఫ్‌నర్స్ వైష్ణవి శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణలో బిజెపి నీచ రాజకీయాలు

**నకిరేకల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**
కేసీఆర్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి తెలంగాణలో బిజెపి నీచ రాజకీయాలు చేస్తూ కుట్రలతో ప్రజల్లో అలజడులు సృష్టిస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త కొత్త డ్రామాలతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆందోళనలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి పెద్దల ఆదేశాలతోనే పదవ తరగతి ప్రశ్న పత్రాలు లీక్ చేశారని, పొంతన లేని మాటలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్థాయిని తగ్గించుకుంటున్నారని, అసలు ఆయన రాష్ట్రానికి తెచ్చింది ఎంటో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. టెన్త్ పేపర్‌లీక్‌లో బండి సంజయ్ హస్తముందని వరంగల్ సిపి పత్రికాముఖంగా వెల్లడించిన తరువాతే అతనిని చట్టరీత్యా అరెస్టు చేశారని అన్నారు. దేశంలో కులంమతం పేరుతో బిజెపి చిచ్చు పెడుతుందని , అదానీ అంబానీ లాంటి కుబేరులకే మోడీ ప్రభుత్వం అండగా ఉంటుందని అటువంటి బిజెపి నాయకులను తెలంగాణ నుండి తరిమి కొట్టే రెజులు దగ్గరపడ్డాయని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజానీకం, యావత్ యువత కేసీఆర్ వెంట ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్ కొండూరు శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి,



పుల్లెంల ముత్తయ్య, సర్పంచ్‌లు మేడి పుష్పలత శంకర్, బిసి సెల్ మండల అధ్యక్షుడు కమ్మంపాటి వెంకటయ్య గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, మండల రైతు సమన్వయ కమిటి అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, మండల యువజన పార్టీఅధ్యక్షుడుపుల్లెంలవెంకటే, యాదగిరి, నర్సింహ్మా, శంకర్, పరమేశ్, శాంతి కుమార్, రాగిరి శివశంకర్, దార రమేశ్, శంకర్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు

**చందంపేట,6ఎప్రిల్, ప్రభాతవార్త:**
మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి సురక్షిత త్రాగు నీరు అందించనున్నట్లు దేవరకొండ శాసన సభ్యులు ,బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం చందంపేట మండలం పొల్లేపల్లి గ్రామంలో రూ. 25లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న మిషన్ భగీరథ ట్యాంకు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టిందని, భవిష్యత్తులో తాగునీటి ఇక్కట్లనేవి లేకుండా సిఎం కెసిఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వేసవిలో గ్రామాలలో నీటి ఎద్దడి తొలగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజి ఎంపిపి ఏర్పుల గోవింద్‌యాదవ్, బిఆర్ఎస్ మండలఉపాధ్యక్షులు యసాని రాజవర్ధన్‌రెడ్డి, రమావత్ మోహన్ కృష్ణ, గోసుల అనంతగిరి, నగిళ్ల మహేష్, జక్కుల



మున్నయ్య, బొల్లు రామకృష్ణ, కేతావత్ నెహ్రూ నాయక్, మాదవరం శంకర్‌రావు,, వంకూనవత్ బిక్కు, రమావత్ రవి, దేవా, హరిలాల్, బొడ్డుపల్లి కృష్ణ, తౌఫిక్ ఖాద్రి, రమేష్, శోభన్ కుమార్, అందుగుల సైదులు, ఆర్‌డబ్లూఎస్ ఇఈ నగేష్, ఏఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపికి ఉనికిలేదు..కాంగ్రెస్‌కు క్యాడర్ లేదు

## -పార్టీ పటిష్టతకు అందరూ సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే భగత్‌కుమార్

**త్రిపురారం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**
తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా..బిఆర్ఎస్‌దే విజయమని, బిఆర్ఎస్‌ను ఎదుర్కొనే సత్తా రాష్ట్రంలో ఏ పార్టీకి లేదని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో మండల పార్టీ అధ్యక్షుతు నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో అయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, మంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన జానారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమిలేదన్నారు. రాష్ట్రంలో అన్ని సర్వేలో బిఆర్ఎస్‌దే అధికారాన్ని చూపిస్తున్నాయని, 3వసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రేవంత్‌కు మాటాల్లు తప్ప చేతలు లేవని, బిజెపి అధికారంలోకి వస్తామంటూ పగటి కలలు కంటుందని, రాష్ట్రంలో బిజెపికి ఉనికేలేదని, కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ లేదన్నారు. ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి అదర్శమని, బిజెపి నాయకులు ప్రశ్నాపత్రాలు లీకే చేసి బిఆర్ఎస్ పార్టీని బదనాం చేయాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు రాష్ట్రంలో అధికారం కోసమే పాలకులాడుతున్నాయి తప్ప తెలంగాణ అభివృద్ధి కోసం కాదని, రైతులను రాజుగా చేసేందుకు రైతుబంధు, రైతు భీమా పథకాలన్నారు. రాష్ట్రంలో పార్టీని ఇబ్బంది పెట్టేందుకు కుట్రపన్నుతుందన్నారు. అంతకు ముందు మండలకేంద్రంలో కోలాటాలు, భాణా సంచాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం



అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళాకారులు పాటల రూపంలో వివరించారు. మండలంలోని లచ్చాతండా, కూన్యాతండాలకు చెందిన పలువురు పార్టీలో చేరడంతో వారికి కండువాలు కప్పి సాదారంగా అహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి వైస్‌చైర్మన్ ఇరుగు పెద్దులు, అపెక్స్ మాజీ చైర్మన్ యడవెల్లి విజేందర్‌రెడ్డి , ఎఎంసి చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్ రామలింగయ్య, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్, నాయకులు ఫామోజు వెంకటాచారి, రామచంద్రయ్య, జానయ్య, మాదా ధనలక్ష్మి, రవినాయక్, మడుపు వెంకటేశ్వర్లు, రాయనబోయిన వెంకన్నయాదవ్, కలకొండ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు తిక్కనబోయిన నాగరాజుయాదవ్, ఖాసీం, సర్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి , సుశీల్‌నాయక్, కలగాని శ్రావణ్, హన్మంతునాయక్, చెవుల రామయ్యయాదవ్, ఎంపిటిసిలు

# ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని కలెక్టర్‌కి వినతి

**మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**
వరి ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేసినట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పది రోజుల క్రితం రైతులకు ధాన్యం ధర రూ. 2400లు ఇచ్చిన మిల్లర్లు ఇప్పుడు తగ్గించారని అరోపించారు. ఇతర ప్రాంతాల ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి ధర తగ్గిస్తున్నారన్నారు. ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని, అర్హులైన వారందరికి డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్లు, రేషన్‌కార్డులు, వికలాంగులకు సదరం క్యాంపులు నిర్వహించి బిసి బంధును అమలు చేయాలన్నారు. అయన వెంట లక్ష్మీనారాయణ, వెంకటయ్య, సైదులు, అశోక్, శ్రీను, రమేష్‌లున్నారు.

## రబీలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**
రబీలో తక్షణమే వరి పంటను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే బోర్ల కింద సాగు చేసిన వరి పంట కోస్తున్నారని, ఆయకట్టు ప్రాంతంలో కూడా వరి కోతలు ప్రారంభించిన ప్రభుత్వం నేటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు మధ్య దళారులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. యాసంగిలో అకాల వర్షాలతో కొంత పంట నష్టపోయినట్లు చెప్పారు. మిగిలిన పంటను కోసిన తరువాత నిలువ చేయడానికి రైతులకు గోదాములు లేవన్నారు. ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాల్లో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరల బ్యానర్లను పెట్టాలని కోరారు. మద్దతు ధరలకు కొనుగోలు చేయని వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎంత పంట సేద్యం చేశారో అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి నిర్ణయించిన మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీలతో, రైతు సంఘాలతో, మిల్లర్లతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## పోలీసుల ప్రతిష్టకు భంగం కలిగించే అవాస్తవాలను నమ్మవద్దు

**మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 6 ప్రభాతవార**
సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, అసాంఘీక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి తమ వృత్తి ధర్మాన్ని నిజాయితీ నిర్వహిస్తున్న పోలీసులు అత్మస్థైర్యాన్ని దెబ్బతీసే అవాస్తవ కథనాలను ప్రచురించవద్దని జిల్లా పోలీస్ అధికారిణి అపూర్వరావు కోరారు. మిర్యాలగూడ పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో ఒక పోలీసుని ఉద్దేశించి రాజు చెయ్యి వేస్తే..మిర్యాలగూడ సబ్ డివిజన్‌లో చక్రం తిప్పిన కానిస్టేబుల్ అనే శీర్షికను ఒక దినపత్రికలో వచ్చిన కథనానికి అమె స్పందిస్తూ. అలాంటి కథనాలు నిరాధారమైనవి, అవాస్తవామని ఖండిస్తూ, ఇటీవల జిల్లా పోలీస్‌శాఖ అధ్వర్యంలో ఓపెన్ అడిటోరియంలో సిబ్బంధి, అధికారుల సమక్షంలో పారదర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ చేపట్టినట్లు అమె తెలిపారు. అధారాలు లేక లేకుండా బదిలీలలో వసూళ్ల పర్వం కొనసాగిందంటూ నిరాధారమైన వార్తలను ప్రచురించవద్దన్నారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. సామాజిక బాధ్యతతో వ్యవహరించే మీడియా మిత్రులు సమస్యలను తనకు నేరుగా తెలియజేయాలన్నారు. వ్యక్తిగత కుటుంబ బాధ్యతలను పణంగా పెట్టి శాంతి భద్రల పరిరక్షణ, సంఘ వ్యతిరేక, అసాంఘీక శక్తులపై చట్టపరంగా పోరాడుతున్న నిజాయితీ గల పోలీసుల్ని వారి మనోభావాలు దెబ్బతినకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలన్నారు.

## పల్లెల్లో బలగం సినిమా ప్రదర్శన

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**
పల్లెల్లో కుటుంబ బాంధవ్యాలు, ఆత్మీయతల విలువలను ప్రతి ఒక్కరి హృదయాల్లో బంధుత్వ రుచిని తెలియజేసేలా తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెలంగాణ యాసలో సాగిన బలగం సినిమా ప్రదర్శన ఓ ట్రెండ్‌గా మారింది. గత వారం రోజుల నుండి మండలంలోని పలు గ్రామాల్లో పలువురు దాతలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పెద్ద డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేసి ఉచితంగా ప్రదర్శిస్తున్నారు. ఈ సినిమాను చూసేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. పెద్దకాపర్తిలో కాటం వెంకటేశం, వెలిమినేడులో అంతటి పారిజాత నర్సింహగౌడ్, గుండ్రాంపల్లిలో బత్తుల బ్రదర్స్, ఎలికట్టెలో గుడిపాటి లక్ష్మీ నర్సింహ ఆధ్వర్యంలో మల్లిఖార్జున డిజిటల్ స్టూడియో సంయుక్తంగా చిన్నకాపర్తి, ఉరుమడ్ల, నేరెడ, పిట్టంపల్లి, వట్టిమర్తి గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. చాలా రోజుల తరువాత గ్రామంలోని వారందరితో పాటు చిత్రాన్ని కుటుంబ సభ్యులతో కలిసి చూడడంతో ఆయా గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెరల ద్వారా వీధుల్లో సినిమాలు ప్రదర్శనలు జరిగేవని, ఆ రోజులు మళ్లీ గుర్తొచ్చాయని ప్రజలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

## దళితరత్న అవార్డును అందుకున్న ఇబ్రహీంపూర్ సర్పంచ్ మహేందర్




**తుర్కపల్లి ప్రభాతవార్త:**
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం హైదరాబాదలుఠని రవీంద్రభారతిలో తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నాగారం మహేందర్‌కు సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ యోగితా రానా చేతుల మీదుగా దళితరత్న అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మేడి పాపయ్య, జంగ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ కమిటీ మాజీ చైర్మన్